Published from Kakinada PRGI NO:APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



వాసవిమాత శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనం

లోపలి పేజీలో

కాకినాడ KAKINADA | సంపుటి:01 | సంచిక:230 | మంగళవారం | సెప్టెంబరు 30, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vol.No.01 | Issue No.230 | Tuesday | 30 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## ఇంద్రకీలాద్రిపై సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మ

✧అమ్మవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు ✧ వినాయక గుడి నుంచి సుమారు 2 కి.మీ మేర బారులు తీరిన జనసందోహం

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:-

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూలా నక్షత్రం రోజు కావడంతో సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి సోమవారం భారీగా భక్తులు తరలివచ్చారు. సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారి దర్శనానికి ఆదివారం రాత్రి నుంచే భక్తులను అనుమతించారు.

మిగతా 2లో



## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరాను సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సంద ర్భం గా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్ర బాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శానానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

### ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం.


మిగతా 2లో

## ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ

జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలుజీఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్ కమిటీతో భేటీలో సీఎం చంద్రబాబు

2





లోపలి పేజీలో

లేపాక్షి వీరభద్రాలయంలో సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత

## హామీలను నెరవేర్చడంలో విఫలమైన కేంద్రం

జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా

2



## అవినీతిని ఉపేక్షించేది లేదు

కౌన్సిల్ సమావేశంలో అధికారులు, కాంట్రాక్టర్ల పై మంత్రి ఆగ్రహం

లోపలి పేజీలో





## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. ముగిసిన మొదటి రోజు విచారణ..

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-



తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు మొదటి రోజు విచారణ ముగిసింది. సోమవారంఉదయం 11 గంటల నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాంబర్లో విచారణ కొనసాగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేల తరుపు న్యాయ వాదులు పిటిషన్ దారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. విచారణకు పిటిషనర్లు కల్వ కుంట్ల సంజయ్,

మిగతా 2లో

# రెండు గంటలు సలహా ఇచ్చి రూ. 11 కోట్లు తీసుకున్నా: ప్రశాంత్ కిశోర్

**ఇదీ... బీహార్ కుర్రాడి శక్తి అని వ్యాఖ్య వృత్తిపరమైన ఫీజులతోనే నిధులు సమకూర్చుకున్నానన్న ప్రశాంత్ కిశోర్ ఆదాయపు పన్ను చెల్లించి పార్టీకి విరాళం ఇచ్చినట్లు వెల్లడి**



పాట్నా: బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను ఒక రెండు గంటల పాటు సలహా ఇచ్చినందుకు రూ. 11 కోట్లు తీసుకున్నాను. ఇదీ... ఈ బీహార్ కుర్రాడి సత్తా" అని ఆయన అన్నారు. డొల్ల కంపెనీల ద్వారా తన పార్టీకి విరాళాలు వస్తున్నాయన్న ఆరోపణలపై ఆయన స్పందించారు.వృత్తిపరమైన ఫీజుల ద్వారానే తాను నిధులు సమకూర్చుకున్నానని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. జీఎస్టీ, ఆదాయపు పన్ను చెల్లించి తన సొమ్మును పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 1995లో ఒక హత్య కేసులో ఆయనను దోషిగా తేలారని, ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో తాను మైనర్‌ను అంటూ తప్పుడు పత్రాలు సమర్పించడం ద్వారా ఆయన శిక్ష నుండి తప్పించుకున్నారని ఆరోపించారు. పదో తరగతి కూడా పూర్తి చేయని సామ్రాట్ చౌదరి డిగ్రీ పట్టా పొందడం ఆశ్చరం కలిగిస్తోందని ఆయన అన్నారు.

మిగతా 2లో



## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది.

మిగతా 2లో







## బహిరంగ కార్యక్రమాలకు నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందిస్తాం

చెన్నై : రాజకీయపార్టీలు, ఇతర సంస్థలు నిర్వహించే బహిరంగ కార్యక్రమాలకు నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు తమిళనాడు ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. జస్టిస్ అరుణ జగదీశన్ విచారణ కమిషన్ తన నివేదికను సమర్పించిన అనంతరం ఫ్రేమ్‌వర్క్ రూపొందిస్తామని ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. నిబంధనలు, మార్గదర్శకాలపై అన్ని రాజకీయ పార్టీలు, సంస్థలతో సంప్రదింపులు జరుపుతామని అన్నారు.రాజకీయ పార్టీల, ఇతర సంస్థలు నిర్వహించే బహిరంగ కార్యక్రమాలకు నిబంధనలు రూపొందించడం తమ సమిష్టి కర్తవ్యమని, విచారణ కమిషన్ నుండి నివేదిక వచ్చిన తర్వాత వాటిని రూపొందిస్తామని ఎక్స్‌లో పోస్ట్ చేసిన వీడియో క్లిప్‌లో పేర్కొన్నారు. కమిషన్ సమర్పించే నివేదికపై ప్రభుత్వ చర్య ఆధారపడి ఉంటుందని హామీ ఇస్తున్నానని స్టాలిన్ ఆ వీడియోలో పేర్కొన్నారు.కరూర్ ఘటనపై సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు సమాచారంపై కూడా స్టాలిన్ స్పందించారు. అందరూ సంయమనం పాటించాలని, బాధ్యతారాహిత్యమైన లేదా దురుద్దేశపూరితమైన వ్యాఖ్యలు ప్రచారం చేయవద్దని ప్రజలకు సూచించారు. సోషల్ మీడియాలో కొంతమంది ప్రచారం చేస్తున్న పుకార్లు మరియు తప్పుడు వార్తలను గుర్తించానని, ఏ రాజకీయ నేత తమ పార్టీ కార్యకర్తలు లేదా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవాలని కోరుకోరని అన్నారు.

మిగతా 2లో

## సున్నా వడ్డీ పథకానికి మంగళం పాడిన కూటమి ప్రభుత్వం

**డ్వాక్రా మహిళలకు చంద్రబాబు టోకరా మహిళలపై మీకెందుకింత కక్ష:ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి**

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:




15 నెలల పాలనా కాలంలో మహిళలకు ఒక్క రూపాయి కూడా సాయం చేయని కూటమి ప్రభు త్వం ఇప్పుడు... సున్నా వడ్డీ పథకాన్ని నిలిపివేస్తూ డ్వాక్రా మహిళలకు టోకరా వేయడం దారుణమని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. విశాఖపట్నం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో మహిళలకిచ్చిన ఒక్క హామీని అమలుచేయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు సున్నావడ్డీ పథకాన్ని

మిగతా 2లో

## లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్

బెయిల్ మంజూరు చేసిన ఏసీబీ కోర్టు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



లిక్కర్ అక్రమ కేసులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరైంది. ఈ మేరకు సోమవారం ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మద్యం అక్రమ కేసులో జులై 19వ తేదీన మిథున్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. 71 రోజులుగా రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్‌రెడ్డికి ఇవాళ ఏసీబీ కోర్టు రెండు ష్యూరిటీలు, రూ.2లక్షల పూచీకత్తుతో షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు బెయిల్ మంజూరుతో మంగళవారం జైలు నుంచి విడుదల కానున్నారు.

# సంపాదకీయం

## హెచ్-1బి వీసా ఎఫెక్ట..అమెరికా ఔట్.. టెక్ టాలెంట్‌కు కొత్త గమ్యం!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హెచ్-1బి వీసాల ఫీజులను పెంచనున్నట్లు ఆయన చేసిన ప్రకటన గ్లోబల్ టాలెంట్ మార్కెట్‌లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నిర్ణయంతో అమెరికాకు వచ్చే నైపుణ్యంతో కూడిన ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఈ 'బటర్‌ఫ్లై ఎఫెక్ట్' ఇప్పుడు అనూహ్యంగా గల్ఫ్ దేశాలకు లాభం చేకూర్చే అవకాశాన్ని అందిస్తోంది. మధ్యప్రాచ్యం ఇప్పుడు ప్రపంచ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రాజధానిగా అవతరించేందుకు దూసుకుపోతోంది.యూఏఈ, సౌదీ అరేబియా వంటి శక్తివంతమైన గల్ఫ్ దేశాలు ఇప్పటికే తమ దృష్టిని చమురు నుంచి టెక్నాలజీ, AI రంగాలపైకి మళ్లించాయి. ఈ రంగాల్లో ప్రపంచ కేంద్రాలుగా మారేందుకు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. సౌదీ అరేబియా: 'NEOM' వంటి మెగా ప్రాజెక్టులతో టెక్నాలజీ భవిష్యత్తును పునర్నిర్మిస్తోంది. యూఏఈ: స్మార్ట్ సిటీస్, ఆధునిక మౌలిక వసతులతో ప్రపంచం నలుమూలల నుంచి అత్యుత్తమ టాలెంట్‌ను ఆకర్షిస్తోంది.ట్రంప్ తీసుకున్న వీసా ఫీజుల పెంపు నిర్ణయం ఈ గల్ఫ్ దేశాల ఆశయాలకు అనుకోని పరోక్ష మద్దతు గా నిలుస్తోంది.నిపుణులకు ఆకర్షణీయమైన ఆఫర్లు: అమెరికాకు ఆల్టర్నేటివ్? టెక్ నిపుణులను ఆకర్షించేందుకు గల్ఫ్ ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. అమెరికాలో వీసా సమస్యలు, యూరప్/యుకెల్లోని కఠిన వలస నియంత్రణలతో విసిగిపోయిన టెక్ ప్రొఫెషనల్స్‌కు గల్ఫ్ కొత్త వేదికగా మారుతోంది.

ఆకర్షణీయమైన ఆఫర్లు వివరాలు

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా జీతాలు అందిస్తున్నారు. పైగా పన్నుల మినహాయింపు జీతంపై పన్నులు లేకపోవడం ప్రధాన ఆకర్షణ. గోల్డెన్ వీసా వంటి ప్రత్యేక వీసాల ద్వారా దీర్ఘకాల నివాసానికి అవకాశం కల్పిస్తున్నారు.. ప్రపంచ స్థాయి జీవనశైలి, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, భద్రత కల్పిస్తున్నారు. బిజినెస్ ఫ్రెండ్లీ వాతావరణం కల్పించి స్టార్టప్‌లు, కంపెనీల ఏర్పాటుకు అనుకూలమైన విధానాలు పాటిస్తున్నారు.. టెక్నాలజీ, AI రంగాల్లో నైపుణ్యం కలిగిన భారత యువత ఇకపై అమెరికాకు బదులుగా గల్ఫ్ వైపు మరింతగా మొగ్గు చూపే అవకాశం ఉంది. పన్నులేమీ లేకుండా అధిక వేతనాలు, అలాగే సులభమైన దీర్ఘకాల వీసాలు భారతీయ టెక్ టాలెంట్‌ను ఆకర్షించే ప్రధాన అంశాలు.

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. గల్ఫ్ కేవలం తాత్కాలిక వేదికగా కాకుండా, దీర్ఘకాలిక కెరీర్ నిర్మాణానికి, పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా మారే అవకాశం ఉంది. సవాళ్లు ఇంకా ఉన్నప్పటికీ శాశ్వత పౌరసత్వం పొందే మార్గాలు పరిమితంగా ఉండటం, మధ్యప్రాచ్య భద్రతా సమస్యలు వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, ఆర్థికపరమైన ఆకర్షణలు వీటిని మరుగుపరుస్తున్నాయి. ట్రంప్ కొత్త వీసా నిబంధనలు 'గ్లోబల్ టాలెంట్ ఫ్లో' (ప్రపంచ నైపుణ్య ప్రవాహాన్ని) అమెరికా నుంచి గల్ఫ్ వైపు మళ్లించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ పరిణామం రాబోయే కాలంలో గల్ఫ్ దేశాలను ప్రపంచ AI రాజధానిగా ఎదిగేందుకు బలమైన పునాదిగా మారవచ్చనే అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

## ఇంద్రకీలాద్రిపై సరస్వతీదేవి అలంకారంలో దుర్గమ్మ

మొదటిపేజీ తరువాయి

దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. వినాయక గుడి నుంచి సుమారు 2 కిలోమీ టర్ల మేర భక్తులు బారులుదీరారు.

అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్: మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణలో ఉన్న కనకదుర్గమ్మను డిప్యూటీ స్పీకర్ రామకృష్ణంరాజు దర్శించుకున్నారు. అందరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. భక్తులెవరికీ అసౌక ర్యం కలవకుండా అధికారులు సమన్వ యంతో చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లపై రఘురామకృష్ణ రాజు సంతృప్తి వ్యక్తం చేశారు. విజయవాడ కనకదుర్గ మ్మను దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. రాత్రి ఒంటి గంటన్నర నుంచి జగన్మాత సరస్వ తీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దేశ నలు మూల నుంచి పెద్ద ఎత్తు ల భక్తులు బెజవాడకు తరలివస్తున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం రోజు కావడంతో రెండు లక్షల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తొక్కిసలాట జరగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు బెజవాడకు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, బిస్కెట్లు, కొండపైన తాగడానికి పాలు వంటివి సమకూర్చారు. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: విజయవాడ క్షేత్రంలోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు ఎంతో వైభవోపేతంగా జరుగుతున్నాయి. రోజంతా అమ్మవారికి నవరాత్రి అలంకారాలు, అర్చనలు, ఊరేగింపులు సాగుతున్నాయి. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేదికపై పలు సాంస్కృతిక కార్య క్రమాలు కూడా ఎంతో ఆకర్షణీయంగా సాగుతున్నాయి. ఆలయ సాంస్కృతిక కార్యక్రమాల వేదికపై హైదరాబాద్ నుంచి వచ్చిన శ్రీ రామకృష్ణ నృత్య మందిరం విద్యార్థినులు దాదాపు 30 మంది ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. రామకృష్ణ నృత్యమందిరం డ్యాన్స్ టీచర్ అనూరాధ ఉదయ్ తన శిష్యబృందం ముందుగా "ముదాకరాత్త మోదకం" అంటూ వినాయకుని స్తుతి గీతానికి నృత్యాన్ని ప్రదర్శించారు. "అదుగో అల్లదుగో శ్రీహరి వాసమూ" అంటూ తిరుపతి వేంకటేశ్వరుని వైకుంఠ లోక వైభవాన్ని, "జగడపు చనవుల జాజర" కీర్తనలో పద్మావతీ శ్రీనివాసుల ప్రణయగీతికను తమ నృత్యంలో ప్రదర్శించారు. నర్తకీమణులు ప్రదర్శించిన నృత్యం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. దుర్గా విజయం నృత్య రూపకాన్ని ఎంతో ఆకట్టుకుంది.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరాను : సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు.

ఘనంగా పుష్కరాల నిర్వహణ

"దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014-19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

కాగా, ఈ ఏడాది దసరా నవరాత్రి ఉత్సవాలు 11 రోజుల పాటు జరుగుతున్న సంగతి తెలిసిందే. అక్టోబరు 2న విజయ దశమి రోజున జగన్మాత రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆ రోజు సాయంత్రం తెప్పోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి.

## హామీలను నెరవేర్చడంలో విఫలమైన కేంద్రం

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ము కా శ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండి పడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవి శ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు. కేంద్రం తన సొంత రోడ్‌మ్యా ప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్యమైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమ యంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చు తా మని హామీ ఇచ్చిందని అన్నారు. అయి తే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీమైన రక్షణ అవసర మని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానా లు చేశారని మండిపడ్డారు. లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు.గతంలో ప్రధానిని పర్యావ రణ యోధుడిగా కొనియాడారని, 2019లో కేంద్రపాలిత ప్రాంతం (యుటి) హోదా కల్పించి, అక్కడి ప్రజల కలలను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపినపుడు ఎవరూ తప్పుపట్టలేదని అన్నారు. అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకి స్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పా రని ఇప్పుటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు. మొదట డీలిమిటేషన్, తర్వాత ఎన్నికలు, చివరకు రాష్ట్రహోదా కల్పిస్తా మని, ఇది మూడు దశల ప్రక్రియ అని మొదట్లో చెప్పారని అన్నారు. డీలిమిటేషన్, ఎన్నికలు రెండూ కూడా పూర్తయ్యాయని, కానీ రాష్ట్ర హోదా హామీ ఎందుకు నిలిచిపోయిందని ప్రశ్నించారు.

## బహిరంగ కార్యక్రమాలకు నిబంధనలు, మార్గదర్శకాలు రూపొందిస్తాం

మొదటిపేజీ తరువాయి

మృతులు ఏపార్టీకి చెందిన వారైనా తనకు సంబంధించినంత వరకు వారు తమిళులేనని స్పష్టం చేశారు. వారి బాధ్యతారాహిత్యమైన మరియు దురుద్దేశపూర్వకమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నానని అన్నారు.రాజకీయ హోదాలు, భిన్నమైన సిద్ధాంతాలు మరియు వ్యక్తిగత శతృత్వాలను పక్కనపెట్టాలని, ప్రజల సంక్షేమం గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. దేశంలోని వివిధ రంగాల్లో తమిళనాడు అగ్రగామిగా ఉందని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించడం అందరి సమిష్టి బాధ్యత అని అన్నారు. కరూర్ తొక్కిసలాట ఘటన ఒక పెద్ద విషాదమని, దురదృష్టకరమైన ఘటన అని, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. ముగిసిన మొదటి రోజు విచారణ..

మొదటిపేజీ తరువాయి

చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వారి తరఫు న్యాయవాదులు హాజరయ్యారు. అలాగే.. ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వారి తరుపు న్యాయవాదులు విచారణలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. రోజులు గడుస్తున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదంటూ.. సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించింది. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక ఆదేశాల జారీ చేసింది

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్ధేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ... ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్ను లు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

### థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

### జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## రెండు గంటలు సలహా ఇచ్చి రూ. 11 కోట్లు తీసుకున్నా

మొదటిపేజీ తరువాయి

ప్రజలంతా తమ పిల్లలను ఎలా చూసుకోవాలో లాలూప్రసాద్ యాదవ్‌ను చూసి నేర్చుకోవాలని అన్నారు. ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ తొమ్మిదో తరగతి కూడా పాస్ కాలేదని, కానీ బీహార్‌కు రాజును చేయాలని లాలూ ప్రసాద్ ఉబలాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. సామాన్యుల పిల్లలు గ్రాడ్యుయేట్ చేసినా వారికి ఉద్యోగాలు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..

మొదటిపేజీ తరువాయి

మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు.ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

## సున్నా వడ్డీ పథకానికి మంగళం పాడిన కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

నిలిపివేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. డ్వాక్రా మహిళలు అంటే చంద్రబాబుకి ఎందుకింత పగ అని నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో మహిళలు చంద్రబాబు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఇంకా ఆమె ఏమన్నారంటే... వైయస్. జగన్ హయాంలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన సున్నా వడ్డీ రుణాలను ఎత్తివేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడు విద్యా రుణాల పేరిట పావలా వడ్డీకి రుణాలివ్వాలని నిర్ణయించడం పచ్చి మోసం. డ్వాక్రా సంఘాలను నేనే తెచ్చానని చెప్పుకునే చంద్రబాబు వారికివ్వాల్సిన పథకాలకు మాత్రం ఎగనామం పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో డ్వాక్రా సంఘాలకు కనీసం ఒక్క రూపాయి సాయం చేయకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిన చంద్రబాబునాయుడు ఇప్పుడు కొత్తగా పావలా వడ్డీకి విద్యారుణాలు పేరిట కొత్త మోసానికి తెరతీశారు. ఎన్నికల మేనిఫెస్టోలో సున్నావడ్డీ ఇస్తామని హామీ ఇచ్చి.... పదిహేను నెలల కాలంలో ఒక్కరికీ ఇచ్చిన పాపాన పోలేదు. గతంలో వైయస్.జగన్ మహిళా పక్షపాతి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తే... ఇవాళ చంద్రబాబు నాయుడు మహిళలపై కక్ష కట్టిన ముఖ్యమంత్రిగా నిలిచారు. 2014-19 వరకు ఐదేళ్లలో చంద్రబాబు మహిళలను అన్ని రకాలగా మోసం చేసారు. 2016 అక్టోబరు నుంచి సున్నావడ్డీ నిలిపివేయడంతో ఏ, బీ గ్రేడ్ లు గా ఉన్నా డ్వాక్రా సంఘాలు సీ, డీ గ్రేడ్ లుగా దిగజారిపోయాయి. మరలా వైయస్.జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత డ్వాక్రా సంఘాలకు సున్నా వడ్డీకి రుణాలు మంజూరు చేయడంతో తిరిగి ఇవి ఏ, బీ గ్రేడ్ లుగా మారాయి. వైయస్.జగన్ హయాంలో రూ.4969 కోట్లు వారి అకౌంట్లతో వేసి ఆర్థికంగా బలోపేతం చేస్తే.. చంద్రబాబు మాత్రం వారిపై పగతో కక్ష సాధింపు చర్యలకు దిగినట్లే వ్యవహరించారు. ఇవాళ విద్యారుణాల పేరిట పావలా వడ్డీకి ఇస్తామని చెపుతున్న చంద్రబాబు... గతంలో ప్రజా గళం మేనిఫెస్టోలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రూణాలను రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని, పండగ, పెళ్లి కానుకలకు పునరుద్దరిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది? కనీసం రూ.3 లక్షలు చొప్పున మహిళలకు ఇచ్చినా దాదాపు రూ.2 వేల కోట్లు వారికి బకాయిలు పడినట్లే లెక్క. ఇవాల్టి వరకు ఒక్క రూపాయి వారికి ఇవ్వకుండా.. పావలా వడ్డీకి రుణాలిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసం? ఎన్నికల సమయంలో మేనిఫెస్టో పై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసిన టీడీపీ నేతలు.. ఇవాళ దాన్ని మర్చిపోయి పూర్తిగా పక్కనపెట్టేశారు ధ్వజమెత్తారు.

## పేదలకు వరం లాంటిది సిఎం రిలీఫ్ ఫండ్

### - రాయలసీమ పట్టభధ్రుల ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన వేంపల్లె కు చెందిన షేక్. సిద్దిక్ అనే మహిళ కు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా రూ. 87,000 రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ 52 మంది లబ్ధిదారులకు గాను సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా రూ. 39.26 లక్షల రూపాయలు చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదలకు, అవసరాల్లో ఉన్నవారికి ప్రభుత్వం అండగా నిలుస్తున్న గొప్ప పథకాలలో సిఎం రిలీఫ్ ఫండ్ ఒకటి అని అన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి, వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ఈ ఫండ్ ఆశాజ్యోతి లా నిలుస్తోందని తెలిపారు. ప్రజల కన్నీళ్లను తుడుస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న ఈ సిఎం రిలీఫ్ ఫండ్ కారణంగా ఇప్పటివరకు అనేక మంది పేద రోగులు ప్రాణాలను నిలుపుకున్నారని అన్నారు. అనంతరం శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకొచ్చిన ఈ పథకం వల్ల వైద్య చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు పెద్ద ఊరట లభిస్తోంది. నేటి పరిస్థితుల్లో ఒక సాధారణ కుటుంబం ఆసుపత్రి ఖర్చులను భరించడం కష్టసాధ్యం, కానీ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారి ప్రాణాలు రక్షించబడుతున్నాయి. పేదల కోసం ప్రభుత్వం చేస్తున్న ఈ మానవతా సహాయం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇడుపులపాయ టిడిపి నాయకులు చంద్రాయుడు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన అభివృద్ధి కి కృషి చేస్తా

### - దేవస్థాన కమిటీ సభ్యులు యమ్.రామాంజనేయులు

ప్రజాభూమి,వేంపల్లె



శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు మంగపట్నం రామాంజనేయులు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు అందుబాటులో ఉంటూ వారికి ఆలయంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు. నాకు ఈ అవకాశం రావడానికి కృషి చేసిన పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి, మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువ, పూలదండలతో ఘనంగా సన్మానించారు. రామాంజనేయులు నీ సన్మానించిన వారిలో సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, నంభూరి సుదర్శన్, కంతూరి వెంకటేష్, సురేష్, యాసిన్, ప్రసాద్ రెడ్డి, పవన్, మారుతి, సిసింద్రి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఒంటిమిట్టలో ఇంటింటా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ పంచాయతీ కార్యదర్శి సుధాకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఒంటిమిట్ట గ్రామంలో కార్యదర్మంగా అమలు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ నాయకత్వంలో, ఆన్‌లైన్ బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగిస్తూ మాడ వీధి, దిగువ వీధి, హరిజనవాడ, జండా మాను వీధి ప్రాంతాల్లో ఇంటింటా తిరుగుతూ కార్డులు పంపిణీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ వెంకటసుబ్బమ్మ కూడా పాల్గొన్నారు. పేద ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ పంపిణీ చేయాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రోత్సాహంతో ఈ స్మార్ట్ కార్డులు అందజేయబడుతున్నాయని అధికారులు తెలిపారు ఈ సందర్భంగా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ, “ప్రతి అర్హ కుటుంబానికి ఈ కార్డులు నేరుగా వారి చెంతకే చేర్చే ప్రయత్నం జరుగుతోంది. ప్రజలు ఆధార్ కార్డుతో సమయానికి అందుబాటులో ఉండాలి” అని సూచించారు (సెప్టెంబర్ 30) ఉదయం 8 గంటలకు తదుపరి స్మార్ట్ కార్డుల పంపిణీ జరగనున్న నేపథ్యంలో, సంబంధిత లబ్ధిదారులు అందరూ ముందుగానే హాజరై తమ కార్డులను స్వీకరించాలని పంచాయతీ అధికారుల విజ్ఞప్తి.

## మాజీ ఎమ్మెల్యే విజయమ్మను బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డిని సన్మానించిన రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మను బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితిష్ రెడ్డిని వారి స్వగృహంలో సోమవారం బుసిరెడ్డి రవీంద్రారెడ్డి మర్యాదపూర్వ కలిసి సన్మానించడం జరిగింది. ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవిని ఇచ్చినందుకు సహకరించిన విజయమ్మ, రితీష్ రెడ్డి లను ఘనంగా సంపాదించడం జరిగింది అన్నారు పార్టీ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతులకు అన్ని వర్గాల వారిని నా వంతు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**33 మంది లబ్ధిదారులకు రూ.25,55,543 చెక్కులు పంపిణీ చేసిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం. రమేష్**

ప్రజాభూమి ప్రతినిధి,అనకాపల్లి



అనకాపల్లి పట్టణంలోని ఎం.పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ఇటీవల మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 25,55,543/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తోందని, అత్యవసర వైద్య ఖర్చుల భారం నుంచి ఉపశమనం ఇస్తోందని, ప్రతి సామాన్యుడి ముఖంలో చిరునవ్వు పూయించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిజమైన జీవనాధారంగా మారింది అని ఎంపీ గారు పేర్కొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఆదుకున్న ఆపద్బాంధవులు అంటూ మేము ఎల్లప్పుటికీ మీకు రుణపడి ఉంటాం అంటూ బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌లు బత్తుల తాతయ్య బాబు , పీలా గోవింద్ సత్యనారాయణ ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్ మరియు కూటమి నాయకులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసిన ఆలయ చైర్మన్

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి వీరభద్రాలయంలో సోమవారం విద్యార్థులకు ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో డీఎస్పీ మహేష్ , రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ ఈడిగ జయప్ప, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు చిన్నారులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రంలో దుర్గాదేవి సరస్వతీ మాత గా సోమవారం భక్తులకు దర్శనమిచ్చిందన్నారు. చిన్నారులు విద్యాపరంగా మరింత అభివృద్ధి చెందాలని మూలా నక్షత్ర తిథిలో నోట్స్ లు, పెన్నులు, తదితర విద్యా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యాభివృద్ధికి ఇప్పటికే తన వంతు విద్యార్థులకు, పాఠశాలలకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు అభివృద్ధి పనులు కూడా చేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా పలువురికి అక్షరాభ్యాసం చేశారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, టిడిపి నేత మంగేష్, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన కన్వీనర్ బాలాజీ, పాల్గొన్నారు.

## వార్డుల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. హిందూపురం పట్టణంలోని బోయపేట, ఇందిరా నగర్ వార్డులో కౌన్సిలర్ సతీష్ కుమార్ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకొని రావడానికి చాలా సులువుగా ఉంటుందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులో క్యూ ఆర్ కోడ్ ఉండటం వల్ల ఎటువంటి మోసాలు చేసే అవకాశం లేదని, ఈ కార్డుని జాగ్రతగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివ, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి! ఆర్డిఓ ముక్కంటి





ప్రజాభూమి, వేలేరుపాడు

ప్రస్తుతం గోదావరి వరద అంతకంతకు పెరుగుతున్నందున పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ముక్కంటి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ముఖ్యంగా రహదారులపై వరద నీరు చేరటంతో అటు నుంచి ఇటు ఇటు నుంచి అటు దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రజలకు విన్నవించారు. అదేవిధంగా అధికారులు ఆయా ప్రాంతాల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరన్నా సాహసించి దాటే ప్రయత్నం చేస్తే అదుపు చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఏ విధమైన ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిటి సురేందర్, ఆర్ఐ భుజంగరావు, ఎస్సై నవీన్ కుమార్ ,వీఆర్వో సంగీతరావు తదితరులంతా ఉన్నారు.

## తల్లి పిల్లలు ఆరోగ్యమే సమాజానికి పునాది

### ఓబిసి మహిళ మండల బిజెపి అధ్యక్షురాలు - విజయలక్ష్మి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కుటుంబంలోని మహిళలు పూర్తిస్థాయిలో శారీరక, మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజంలో బలమైన కుటుంబాలు రూపుదిద్దుకుంటాయని ఓబిసి బిజెపి మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు . స్వర్ణ వారి గూడెంలో ఏర్పాటుచేసిన స్వస్థ నారి స్వసక్తి పరివార అభియాన్ ఆరోగ్య కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, కేంద్రంలో బిజెపి పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని వాటిని దిగుశ్రేణి నాయకులు, బిజెపి కార్యకర్తలు వాటిని సద్వినియోగం అయ్యేటట్టు చూడాలని ఆమె అన్నారు. మహిళలు అన్ని అంశాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మెరుగైన వైద్య సేవలు, సంపూర్ణ ఆరోగ్యం దిశగా స్వస్థ నారీ - సశ క్త పరివార్ అభియాన్ అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ జిల్లా కార్యదర్శి ఉడ శ్రీనివాసు రావు, బిజెపి మండల మోర్చ అధ్యక్షులు రామకృష్ణ, బిజెపి నాయకులు నల్లమోతుల హరీష్ నాయక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్,జనసేన నాయకులు తొమ్మిది ఏళ్ల రామచంద్రరావు, ఎం ఎల్ హెచ్ పి రోషిని, టి సరోజిని, ఎం జోగమ్మ, కె హరిత, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు పాల్గొన్నారు. అంగన్వాడీల ధరలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను బిజెపి నాయకులు పరిశీలన చేశారు.

## ఓట్ చోరీపై కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



బిజెపితో కలిసి ఎన్నికల కమిషన్ దేశంలో ఓట్ల తొలగింపునకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా ఏపీసీసీ చీఫ్ శ్రీమతి వైఎస్ షర్మిలారెడ్డి ఆదేశాను సారం, డిసిసి అధ్యక్షులు షేక్ సైదా సూచన మేరకు ఈరోజు మార్కాపురం పట్నంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ సారధ్యంలో పట్నంలోని ప్రధాన వీధుల్లో సంతకాల సేకరణ చేపట్టారు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సంతకాలు చేసి ఉద్యమానికి సహకారాన్ని అందించారు, మార్కాపూర్ పట్నంలోని 35 వార్డుల్లో పదివేల సంతకాలు చేయాలని పట్టణ కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, పిల్ల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి మండల కమిటీ

ప్రజభూమి మార్కాపురం



మార్కాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన బాల చెన్నయ్యను టిడిపి మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలసి పూలమాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల టిడిపి అధ్యక్షులు, కాకర్లశ్రీనివాసులు, మిట్టమిదపల్లె సోసైటి చెర్మన్ గోలమారి నాసర్ రెడ్డి,మండల ప్రదాన కార్యదర్శి మాకం అబ్రహం,కొత్తపల్లె సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు,ఎంపీడీవో ను కలిసిన వారిలో ఉన్నారు.

## వాసవి మెరిట్ స్టూడెంట్స్ స్కాలర్షిప్ పథకం కింద విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాభూమి మార్కాపురం



వాసవి క్లబ్. ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ వారి ఆదేశాల మేరకు.వాసవి స్టూడెంట్ మెరిట్ స్కాలర్షిప్ ను రీజినల్ చైర్మన్ నారాయణ వెంకటేశ్వర్లు వారి చేతుల మీదుగా విద్యార్థిని భవ్యశ్రీ కి10000 వేల రూపాయల చెక్కును అందజేశారు ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్.ఇంటర్నేష నల్ వారి లక్ష్యం.ఏమిటంటే.ఉన్నత విద్య.చదివే విద్యార్థులకు ప్రోత్సాహేలక లో భాగంగా వాసివియన్. సిల్వర్ కార్పొరేషన్ సంస్థ చైర్మన్ బండారు సుబ్బారావు వారి సహకారంతో అందజేస్తున్నామని అలాగే.మెరిట్ స్టూడెంట్ బాగా చదువుకొని ఉన్నత.విద్యారంగంలో ప్రతిభ సాధించాలని అన్నారు రాష్ట్రంలో ఉండే 120 మంది. స్టూడెంట్స్ ను ఎంపిక చేయడం జరిగింద ని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ గంగిశెట్టి కిరణ్ కుమార్ వాసవి న్విజన్ క్లబ్ అధ్యక్షులు లింగం పూర్ణచంద్రరావు క్లబ్ సెక్రటరీ మోటిపోతుల కిషోర్ కుమార్ రీజినల్ సెక్రటరీ సూరి కేశవరావు రఘు మారపు మురళి తదితరులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి జగన్ పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండించినగౌస్ మొయిద్దీన్ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణల లో ఎవరు సైకోనో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికి తెలుసు అని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆదివారం న ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ అప్యాయంగా దగ్గరకు తీసుకోవాల్సిన అభిమానులను కొట్టే హీరో బాలకృష్ణ సైకోనా లేక ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించి దగ్గరకు తీసుకొనే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నా అన్నది తెలుగు ప్రజలకు ప్రత్యేకించిచెప్పనక్కర్లేదన్నారు..సైకో అని దశాబ్దాల కిందటే బాలకృష్ణకు ట్యాగ్ ఉందని,ఓ కేసు నుంచి బయటపడేందుకు తనకు మెంటల్ అని స్వయంగా ఆయనే సర్టిఫికేట్ తీసుకొన్నసందర్భాలున్నాయని,ఇది తెలుగు ప్రజలకు తెలియందా అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ తో ఒక్కసారి చెయ్యి కలిపితే చాలు తమ జీవితం సార్థకమని భావించే కోట్లాది అభిమానులు తమ పార్టీ అధినేత జగన్ కు ఉన్నారని పేర్కొన్నారు..మా నాయకుడిని విమర్శించే స్థాయి నీది కాదు బాలకృష్ణఅనిగుర్తుచేశారు.అధికారం ఉంది కదా అని అహంకారం తో మాట్లాడితే ఊరుకునేది లేదని వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు

## ఎస్జీవర్ అవార్డు అందుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి

ప్రజాభూమి మార్కాపురం




కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మరియు పెద్దారవీడు,త్రిపురాంతకం మండలాల పరిశీలకులు మహబూబ్ వలికర్ణాటక రాజధాని బెంగళూరు నగరం లోని. హిమాయత్ సెంటర్ హుబ్బెల్లో నిర్వహించడం జరిగింది. పేరడైజ్ గ్రూప్స్ అధినేత. వీరభద్రా చారి మరియు కన్నడ హీరోయిన్ సంగీత శృంగేరి. వారి చేతుల మీదుగా డాక్టర్ షేక్ మహబూ వలి కి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబ్ వలి ని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు

## చైనా తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం..భారత ఫార్మా రంగానికి నూతన దశ..

### డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి....

ప్రజాభూమి,మార్కాపురం,



భారతదేశం నుండి ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై ఇప్పటివరకు అమల్లో ఉన్న 30 శాతం దిగుమతి సుంకాన్ని చైనా ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామమని ప్రముఖ రసాయన శాస్త్రవేత్త,ఎస్ఆర్సి ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సోమవారం న ఒక ప్రకటన లో అభిప్రాయపడ్డారు..ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి మాట్లాడుతూ ఇకపై భారతదేశానికి చెందిన ఔషధ ఉత్పత్తులను ఎటువంటి దిగుమతి సుంకం లేకుండా చైనాకు ఎగుమతి చేసే అవకాశం లభించడం ద్వారా, భారత ఫార్మా పరిశ్రమకు కొత్త అవకాశాల ద్వారం తెరుచుకున్నట్టయిందని ఆయన పేర్కొన్నారు..యుఎస్ మార్కెట్ ప్రస్తుతం ఖరీదైనదిగా మారుతున్న నేపథ్యంలో చైనా తీసుకున్న ఈ నిర్ణయం భారత కంపెనీలకు ప్రత్యామ్నాయంగా బలమైన మార్కెట్‌గా నిలుస్తుందని తెలిపారు..ఈ నిర్ణయంతో భారత్–చైనా మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడటమేకాకుండా,భారతదేశ ఆర్థిక వృద్ధికి ఇది కొత్త ఊపును ఇస్తుందని ఆయన విశ్లేషించారు..ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతదేశం ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నందున,చైనా ఇచ్చిన ఈ ఆర్థిక ప్రోత్సాహం ద్వారా భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ చైన్‌లో మరింత బలమైన స్థానం సంపాదిస్తుందని డాక్టర్ రామచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు..ఈ నిర్ణయం వల్ల భారత ఔషధ కంపెనీలకు ఎగుమతుల పెరుగుదల,కొత్త పెట్టుబడుల అవకాశాలు, ఉద్యోగాల సృష్టి వంటి అనేక పాజిటివ్ ప్రభావాలు కనిపించనున్నాయని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వెల్లడించారు.

## పెదపాడు గ్రంథాలయంలో గుర్రం జాషువాకు ఘన నివాళి

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి



పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఆదివారం గుర్రం జాషువా 130వ జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జానుబాబు జాషువా చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. గ్రంధాల అధికారి మాట్లాడుతూ గుర్రం జాషువా గారు 28/09/ 1895 లో జన్మించారన్నారు. 24/07/1971 లో మరణించినారని తెలిపారు. జాషువాకు కవి కోకిల,విశారద,కవి దిగ్గజ,నవయుగ కవి చక్రవర్తి,మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ బిరుదులు కలవన్నారు.ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువా జాషువా 1932 వ సంవత్సరంలో రచించిన పుస్తకాలలో" ఫిరదౌసి, ముంతాజ్ మహల్" 1941లో "గబ్బిలం"అనే రచన ఎంతో సర్వోత్తమమైనది, ఆయనకు ఎంతో పేరు తెచ్చినది.ఈయన చేసిన సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి 1964లో ఏ.పీ శాసనమండలి సభ్యులుగా నియమించినారు. 1970లో భారత ప్రభుత్వం "పద్మభూషణ్" పురస్కారం మరియు 1970లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు "కళా ప్రపూర్ణ"బిరుదు తో సత్కరించారు అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏ.రంగారావు,అట్లూరి సతీష్, గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొనినారు.పాల్గొనిన విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

## కళ్లకు నల్ల రిబ్బులు కట్టుకొని రిలే నిరాహారలు నాయకు కులస్తులు

ప్రజాభూమి, కామవరపుకోట



కామవరపుకోట మండలంలో నాయక్స్ కులస్తులు చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు 8వ రోజు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ , మరియు కొమరం భీం నాయక కులస్తులు కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టుకొని మా కులస్తులకు వెంటనే న్యాయం చేయాలని, మా పిల్లలు చదువు కొనసాగించాలని, కోరగా గంటా మురళి మాట్లాడుతూ ఈ నాయక కులస్తులు పూర్వం నుంచి పోడు వ్యవసాయం చేసుకుంటూ, వేటాడుతూ, కూలి పనులు చేస్తూ జీవించేవారని మా అందరికి తెలిసినటువంటి విషయమే, అయినా సరే సర్టిఫికెట్స్ కొంతకాలం ఇవ్వడం, కొంతకాలం ఆపడం పిల్లలు చదువు ఆగిపోవడం చాలా అన్యాయమని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టిలోకి ఎంపీ దృష్టిలోకి పెట్టి వారి సహకారంతో నాయక ఎస్టి సర్టిఫికెట్లు విచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఆ నాయక కులస్తులకు ఎమ్మెల్యే , ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఏఎంసి చైర్మన్ , మాజీ జెడ్పిటిసి ,సర్పంచ్, మాజీ సర్పంచ్ , కూటమి ప్రభుత్వ నాయకులు ,, ఇతర పార్టీ నాయకులు, వివిధ కుల సంఘాలు, అందరూ కూడా కులస్తుల సంఘాలకు మద్దతు తెలియజేస్తున్నారు. అయినాసరే అధికారులు ఎనిమిదో రోజు కావస్తువున్న ఎటువంటి స్పందన లేదు కాబట్టికొమరం భీం నాయక కులస్తులు ఈ సమస్య పరిష్కరించే అంతవరకు కొనసాగిస్తూ, అక్కడికి పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్షలు కూడా కూర్చుంటామని తెలియజేస్తున్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు.



లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలొ టిబి యూనిట్ ద్వారా అల్లూరి సీతారామరాజు జూనియర్ కాలేజీ విద్యార్థులకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించినట్లు ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ సూపర్వైజర్ జి ఉదయ్ చందర్. ఎస్ టి ఎస్ కె సత్తిబాబు విద్యార్థులకు టీబీ వ్యాధి వచ్చు విధానము. లక్షణాలు. తీసుకోవలసిన జాగ్రత్తలు.చికిత్స పై వివరించారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు మాట్లాడుచూ ప్రతి ఒక్కరు మాట్లాడుచూ టిబి వ్యాధిపట్ల అవగాహన కలిగి ఉండి గ్రామస్థాయిలో ఎవరికైతే రెండు వారాలకి మించి దగ్గు. సాయంత్రం వేళ జ్వరం వచ్చుట. బరువు తగ్గట. ఆకల మందగించుట లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించే పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ పి.రామసూర్య నారాయణరాజు. కరస్పాండెంట్ ఏఎస్ రమేష్. ప్రిన్సిపల్ పి రమేష్ రాజు. వైవి దుర్గారావు. ఈ వెంకటపతి రాజు.టి గిరిరాజు.ఎన్ చంద్రకళ. ఎన్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.


## అభయాంజనేయ స్వామి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి

పెదపాడు మండలం అప్పన్నవీడు లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు సహా కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎంతో ప్రఖ్యాతిగాంచిన అప్పన్న వీడు లోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ అభివృద్ధికి నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు మరింత కృషి చేయాలని భక్తులకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని, మరో ముఖ్య అతిథిగా కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి చంటిని నూతన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపకాలను తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన నూతన చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా తనను ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. నూతన ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన గన్నవరం నియోజకవర్గ ఇంచార్జీ చలమలశెట్టి రమేష్ బాబు , దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామ సీత, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి సహా పలువురు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## కైకరం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



కైకరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనకు విచ్చేసిన ఏలూరు పార్లమెంటు సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా ప్రజాపరిషద్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, బిజెపి ఇంచార్జ్ శరణాల మాలతీరాణి , కైకరం గ్రామంలో కూటమి ప్రభుత్వం దేశవ్యాప్రంగా జివిస్టీ తగ్గింపు లో భాగంగా జివిస్టీ 2 లో ఒనగూరే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.డబల్ ఇంజన్ సర్కార్ లో ఎపి లో డబుల్ బెనిపిట్స్,, ఒకవైపు సూపర్ సిక్స్ మరియు జీ ఎస్టీ 2..సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్లో దేశవ్యాప్తంగా తగ్గింపు జీఎస్టీ రేట్లు వర్తిస్తాయి..రోజువారీ ఉపయోగించే వస్తువులపై జీఎస్టీ 0% లేదా 5% 99% వస్తువులు మరియు సేవలు పన్ను రహితంగా ఉన్నాయిలేదా5%లేదా 18% జీఎస్టీని కలిగి ఉన్నాయిఇలా జీఎస్టీ తగ్గింపుతో పైన చెప్పినవే కాక ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయంటూ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందించారు. ఈ సంధర్భంగా తగ్గింపు జీఎస్టీ ప్రయోజనాలను ప్లకార్డుల ద్వారా ప్రదర్శన చేస్తూ నిత్యావసర వస్తువులను టివు లను సమావేశంలో ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నాయకులు అండగా డిజిటల్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

### వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు సంద ప్రసాద్

ప్రజాభూమి, జీలుగుమిల్లి



వైఎస్ఆర్సిపి నాయకులకు అండదండగా క్యూఆర్ కోడ్ డిజిటల్ ఆవిష్కరించమ వైఎస్ఆర్సిపి జీలుగు మండల అధ్యక్షులు సంద ప్రసాద్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్టంలో కూటమి నాయకులు కక్ష సాధింపు చర్యలకు అన్యాయానికి గురవుతున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు డిజిటల్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ చేసినట్లు చెప్పారు. ఏలూరు జిల్లా నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం. కామయ్యపాలెం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్యాయం జరిగిన ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలబడడం కోసం మీ యొక్క ఫిర్యాదులను పొందుపరిచే విధంగా ఈ యొక్క డిజిటల్ క్యూ ఆర్ కోడ్ లాంచ్ చేయడం జరిగింది.అని తెలియజేశారు రేపు మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీకు అన్యాయం జరిగిన అంశాలను ఇందులో లో పొందుపరిచి ఉంచితే దీనిపై ప్రత్యేకమైన బృందం వేసి దర్యాప్తు జరిపి అన్యాయం చేసిన వారిని శిక్షిస్తారని తేలియచేసారు ఈ కార్యక్రమం లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ప్రసాద్ , జడ్పీటీసీ మల్లం వసంత్,జిల్లా కార్యదర్శి బోధ శ్రీనివాస్ రెడ్డి , స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు , వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీను , సెకండ్ వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి , సున్నం సురేష్ ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బోడిక భోగేశ్వర రావు , వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ దొడ్డకుల నాగేశ్వరరావు, ఆకుల రవి, బొంతు వెంకట్, ములకాల బాబు, శివ, ప్రగడ నాగు, మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం తగదు..

### వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన..జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం..

ప్రజా భూమి, జీలుగుమిల్లి





జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెంలో నేవీ ఆయుధ డిపో పేరుతో బలవంతపు భూసేకరణ చేయడం తగదని, ప్రజలు, గిరిజనుల ఆమోదం లేకుండా సర్వే ప్రక్రియ ప్రారంభించడం అన్యాయమని, రెండు పంటలు పండే భూములు కాకుండా పంటలు సాగులో లేని భూముల్లో లేదా సమీప అటవీ భూముల్లో ఆయుధ డిపో ఏర్పాటు చేయాలని వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆమోదం మేరకే ముందుకు వెళ్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. 30 యాక్ట్, 144 సెక్షన్లు అమలు చేసి పోలీసులు చేస్తున్న నిర్బంధ చర్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్.రామ్మోహన్, బి కే యం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సాలి రాజశేఖర్, గిరిజన సంఘం నాయకులు కారం దారయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ డాంగే తదితరులు మాట్లాడారు. జీలుగుమిల్లి మండలం వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో 1160 ఎకరాలు భూ సేకరణ చేస్తున్నట్లు అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రకటించారని అక్కడ ప్రజలు ఏమాత్రం ఈ భూ సేకరణను అంగీకరించడం లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేస్తానన్నప్పుడు వ్యతిరేకించినవారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధికి ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే మంచి పంటలు పండే భూములను, గ్రామాల గిరిజన,గిరిజన ప్రజల జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ఆయుధం డిపో ఏర్పాటు చేయడం అభ్యంతరకరమన్నారు. పంటలు సాగులో లేని భూముల్లో లేదా సమీప అటవీ భూముల్లో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గిరిజనులు, ప్రజల ఆమోదం లేకుండా నేవీ డిపో ఏర్పాటును అంగీకరించమని నేవీ అధికారులే ప్రకటించారని చెప్పారు. ప్రతిపాదిత వంకావారిగూడెంలో కాకుండా గిరిజనులకు, ప్రజలకు, రైతులకు ఇబ్బంది లేని వేరే ప్రాంతంలో ఆయుధ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజాభిప్రాయానికి భిన్నంగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవహరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## ఆరోగ్యవంతమైన మహిళలే బలమైన కుటుంబానికి పునాది

### పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కుటుంబంలోని మహిళలు పూర్తిస్థాయిలో శారీరక, మానసిక ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజంలో బలమైన కుటుంబాలు రూపుదిద్దుకుంటాయని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రి ఆవరణలో సోమవారం స్వస్థ నారి స్వసక్తి పరివార అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని అంశాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మెరుగైన వైద్య సేవలు, సంపూర్ణ ఆరోగ్యం దిశగా స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ కరాటం శిరీష, సభ్యులు కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ, ముదునూరి రవి వర్మ, ఆసుపత్రి సూపరిడెంటెంట్ డాక్టర్ వసుంధర, ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు

## కరూర్ (ఎన్డీయే) ఘటన ఎంక్వైరీ బృందంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి



తమిళనాడు రాష్ట్రం కరూర్ లో టీవీకే పార్టీ ర్యాలీ సమయంలో తొక్కిసలాట జరిగి భారీగా ప్రాణనష్టం జరిగిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, పరిస్థితులను పరిశీలించడానికి ఎన్డీఏ తరపున ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ బృందంలో ఏలూరు ఎంపీ మహేష్ యాదవ్ కు చోటు కల్పించారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించిన 8 మంది సభ్యుల ఈ ప్రతినిధి బృందంలో 6గురు బీజేపీకి చెందినవారు కాగా, ఇద్దరే ఇతర పార్టీల సభ్యులు. ఈ ఇద్దరిలో ఒకరు శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే కాగా, రెండవ వ్యక్తి ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కావడం విశేషం. బీజేపీ ఎంపీ హేమ మాలిని కన్వీనర్ గా, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో సహా మరో ఏడుగురు సభ్యులుగా ఏర్పాటు చేసిన ఈ బృందం ఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, బాధిత కుటుంబాలను కలిసి, కేంద్రానికి నివేదిక సమర్పిస్తుంది.

## శ్రీ శ్రీ శ్రీ సరస్వతి దేవి గా పూజలు అందుకున్న అమ్మవారు

ప్రజాభూమి,జీలుగుమిల్లి



శ్రీశ్రీశ్రీ సరస్వతి దేవి అమ్మవారిగా అలంకరింపజేసి పూజలు నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని పాముల వారి గూడెంలో గల రామాలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల్లో చెరుకూరి లక్ష్మీనారాయణ శైలజ దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పిల్లల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించారు. ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భజనలు కీర్తనలు , లలితా సహస్రనామాలు ఆలకింపజేశారు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చిన్నారి ప్రవళికకు చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ,జీలుగుమిల్లి

కొయ్యలగూడెం మండలం చొప్ప రామన్నగూడెం గ్రామానికి చెందిన చిన్నారి ప్రవళిక ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకోవడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదరణగా ముందుకు వచ్చారు. సోమవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో, చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం, ప్రత్యేకంగా పిల్లల భవిష్యత్తు, నాకు అత్యంత ప్రాధాన్యం. ఎక్కడైనా ఇలాంటి అవసరం ఉంటే నేను ఎల్లప్పుడూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటాను" అని అన్నారు.

## కుల వ్యవక్షతకు వ్యతిరేకంగా పోరాడుదాం

### సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ (ఎమ్ ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ధర్ముల సురేష్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ 153వ ఆవిర్భావ వారోత్సవ సభ స్థానిక జిల్లాపరిషత్ హై స్కూల్ ఆవరణలో సోమవారం పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బన్నే వినోద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ధర్ముల సురేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలో అంటరానితనం కులవివక్షకు లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. కులాలకు మతాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కులాల మతాల మధ్య చిచ్చులు పెట్టి తగాదాలను సృష్టిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ. భూషణం, పి వై ఎల్ డివిజన్ అధ్యక్షుడు కె. పోతిరెడ్డి, కట్టం శిరమయ్య, అలివేరు మాజీ సర్పంచ్ కెచ్చల చిన్నారెడ్డి, ఉపసర్పంచ్ చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ ఇంద్రకీలాద్రి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు మోరు శ్రావణి

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

జెండా మోసి పార్టీకి నిస్వార్ధంగా సేవలు అందించిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్ తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై పై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఇటీవల ప్రభుత్వంచే నియమించబడిన తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంట్ సెక్రెటరీ, పెదపాడు మండల మాజీ ఎంపీపీ శ్రీమతి మోరు శ్రావణి సోమవారం ఉదయం దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ప్రఖ్యాత విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా తనను నామినేట్ చేయటంలో సహకరించినందుకు టీడీపీ పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పదవులను ఎంతో బాధ్యతగా నిర్వర్తించి, ప్రభుత్వానికి మరింత మంచి పేరు తీసుకు వచ్చేలా కృషి చేయాలని సూచిస్తూ, మోరు శ్రావణి కి అభినందనలు తెలిపారు.అదేవిధంగా దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని పలువురు నియోజకవర్గ నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు, పుష్ప గుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

మంగళవారం , 30 సెప్టెంబర్, 2025

## చింతలూరులో పేదల సాగులో ఉన్న భూములకి హక్కు కల్పించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో నిరసన

### - తహసీల్దార్ కి వినతిపత్రం అందించిన నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామంలో గిరిజనులు,ఆదివాసీల సాగులో ఉన్న ఈనాం భూముల్లో సాగు దారులకు హక్కు కల్పించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో నిరసన సోమవారం చేపట్టారు.ప్రత్తిపాడులో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసనకారులు ర్యాలీ చేపట్టారు.తమ సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు,రాష్ట్ర నాయకులు మానుకొండ లచ్చబాబు, మండల కార్యదర్శి తాడి నాగేశ్వరరావులు మాట్లాడుతూ చింతలూరు గ్రామంలో సుమారు 1450 ఎకరాల ఈనాం భూమిని ఇప్పటికే రెవెన్యూ డివిజనల్ అధికారి డిక్లేర్ చేశారని,ఈనాం అధికారి తహసీల్దార్ విచారణ జరిపి పేదల సాగులో ఉన్న భూమిని రెవెన్యూ రికార్డులో నమోదు చేయించాలని కానీ వలసదారులు,భూభకాసురులు ఈ ప్రాంతంలో కొంతమంది అధికారులను మభ్యపెట్టి సుమారు 6 ఎకరాల 76 సెంట్లు భూమిని రెవెన్యూ రికార్డుల మార్పు జరిపించినట్లు తెలుస్తోందని అన్నారు.సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించి పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘ నాయకులు రేచుకట్ల సింహాచలం,తాడి లక్ష్మణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.

## లలిత భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో మూలా నక్షత్రం కుంకుమ పూజలు

### లలిత భువనేశ్వరి దేవికి అరకేజీ వెండి తో తయారు చేయించిన కిరీటకం అందజేసిన నాళం సూరిబాబు సుజాత దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట



జగ్గంపేట స్థానిక దేవి సెంటర్లోని లలిత భువనేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఎనిమిదో రోజు సరస్వతి దేవి అవతారంలో లలిత భువనేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు అతి పవిత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా పురోహిత బ్రహ్మ మామిళ్ళపల్లి, రామకృష్ణ, అయ్యప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో మహిళ భక్తులు అధిక సంఖ్యలో హాజరై కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ ఆలయానికి జగ్గంపేట గ్రామానికి చెందిన జగజ్జనని మెడికల్స్ నాళం వారి మందుల షాపు అధినేత నాళ%శీ% సూరిబాబు సుజాత దంపతులు సొంత ఖర్చులతో సుమారు 75 వేల రూపాయల విలువ గల అరకేజీ వెండి తో చేయించిన వెండి కిరీటికాన్ని అమ్మవారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాండ్రోతు వెంకట రమణ,ఇమ్మేళ్ల రాంబాబు, వైబోగుల కొండబాబు యాదవ్, కేసు బోయిన చిన్ని, కొండపల్లి రాంబాబు, పెండెం జయరాం, ఇమ్మేళ్ల ల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు ఎడమ కాలపై పెదశంకర్లపూడి వద్ద వంతెన నిర్మాణం

### ఎమ్మెల్యే సత్య ప్రభ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడి వద్ద ఏలేరుఎడమ కాలువపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన పనులనుఎమ్మెల్యే సత్య ప్రభ కొబ్బరికాయ కొట్టి పనులు సోమవారం ప్రారంభించారు. ప్రత్తిపాడు మండలంలోని పెదశంకర్లపూడి గ్రామం వద్ద ఏలేరు కాలువపై నిర్మించబోయే వంతెనకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి వంతెన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వంతెన పూర్తయ్యాక, ఉత్తరకంచి, గోకవరం, పెదశంకర్లపూడి గ్రామాలతో పాటు సమీప ప్రాంతాల రైతాంగం రాకపోకలు సాగించడానికి ఈ వంతెన ఉపయోగమన్నారు. కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణ బిడ్డల ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలి...

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలంలోని పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో "స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, మహిళల ఆరోగ్య సంరక్షణ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రధాన లక్ష్యాలుగా ఈ కార్యక్రమం నిర్వహించారు..

గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా గారు ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, స్త్రీ–పురుష సమానత్వం, తల్లి పిల్లల ఆరోగ్యం వంటి అంశాల్లో అవగాహన పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో ఆమె ఈ సందర్భంగా వివరించారు. అలాగే ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత కోసం అమలు చేస్తున్న పథకాలు, తీసుకుంటున్న చర్యలు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అందరికీ ఆరోగ్యంపై అవగాహన కోసం వైద్య పరీక్షలు, సలహాలు, ప్రచార పత్రాలు కూడా ఈ కార్యక్రమం లో అందజేశారు'.




# జలదిగ్బంధంలో ఉన్న లోతట్టు గ్రామాలు

### రహదారుల పైనుంచి పొంగుతున్న వరద ఉధృతి

### జలదిగ్బంధంలో చిక్కుకున్న 30 గ్రామాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ప్రకృతి కన్నెర్ర చేసి విలయ తాండవం చేస్తూ మానవాళిని ముప్పు తిప్పలు పెడుతుంది, ఈ ఏడాది ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నాలుగు సార్లు గోదావరి వరదలు సంభవించాయి, దీంతో గోదావరి శబరి జీవనదుల పరివాహంలో ఉన్న లోతట్టు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి గోదావరి ప్రాంతంలో



కురిసిన భారీ వర్షాలకు భద్రాచలం వద్ద సోమవారం సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి భద్రాచలం వద్ద 45.10 అడుగులకు చేరుకొని ప్రవహిస్తుంది. అదేవిధంగా విఆర్ పురం మండలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి సోమవారం సాయంత్రం నాటికి 18.50 మీటర్ల చేరుకొని డేంజర్ లెవెల్లో ప్రవహిస్తుంది. పెరుగుతున్న వరద ఉధృతి వల్ల



మండలంలోని 1. చింతరేగులపల్లి టూ కన్నాయిగూడెం, 2.తుష్టివారి గూడెం టూ ఎ.వి.గూడెం, 3. రామవరం టూ రామవరప్పాడు, 4. తోటపల్లి టూ సీతంపేట, 5.ఇప్పురు టూ పోచవరం, 6. వడ్డిగూడెం టు వడ్డిగూడెం కాలని, 7. సీతంపేట టూ శ్రీరామగిరి, 8, జెల్లివారిగూడెం టు ఏజీ కోడేరు, 9, సున్నం వారి గూడెం టు చిన్నమట్టపల్లి గ్రామాల మధ్య వరద ఉధృతి పెరిగి రహదారులపై నుంచి ప్రవహిస్తున్నాయి. ఉదృతంగా పెరుగుతున్న ఈ వరద ఉధృతి వల్ల దాదాపు 30 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని మండల కేంద్రానికి ఆయా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. రహదారుల పైనుంచి పొంగి ప్రవహిస్తున్న ప్రతి చోట అధికారులు అప్రమత్తమై నాటు పడవలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రజలు దాటేందుకు వెసులుబాటు కల్పించారు. అలాగే లాంచీలను కూడా సిద్ధం చేసి అత్యవసర పరిస్థితిలో వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు ప్రజలకు సూచించారు. పెరుగుతున్న ఈ వరదలను చూసి మండల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇంక ఎంత వరకు వస్తుందో ఇంకెన్ని రోజులు జలదిగ్బంధంలో ఉండాల్సి వస్తుందోనని వరద బాధితులు భయం గుప్పెట్లో మగ్గుతున్నారు. ప్రతి సంవత్సరం గోదావరి వరదలను తట్టుకోలేక పోతున్నామని వర్షాకాలం నాలుగు నెలలు నానా అవస్థలు పడాల్సి వస్తుంది అని, ఎన్డీఏ ప్రభుత్వం స్పందించి మా వరద బాధితుల కష్టాలను తెలుసుకొని మెరుగైన ప్యాకేజీలు ఇచ్చి, సురక్షిత ప్రాంతాలకు మమ్మల్ని తరలించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## చిన శంకర్లపూడిలో బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా టిడిపి నాయకులు మిరియాల శ్రీను, మిరియాల వెంకటరమణ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ భక్తజన సందోహంతో బోనాల జాతర కన్నుల పండుగగా సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరైయ్యారు. ఉదయం నుండి మహిళలు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద బోనాలతో చేపట్టిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.దుర్గాదేవి ఆలయం నుండి భాజా భజంత్రీలతో,తీన్మార్ డప్పులతో,వేదమంత్రాలతో,దుర్గమ్మ అమ్మవారి శరణు ఘోషతో,మహిళల కోలాటాల నడుమ భక్తి శ్రద్దలతో మహిళలు బోనాలు ఎత్తుకుని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగి అమ్మవారికి బోనాలు సమర్పించారు.భక్తి శ్రద్దలతో ఉదయం నుండి ఉపవాస దీక్షతో ఏకధాటిగా ఎత్తిన బోనాలను మోస్తున్న మహిళలు ఊరేగింపుగా వెళ్లడంతో చిన శంకర్లపూడి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించికుంది.ఈ సందర్భంగా నాయకులు మిరియాల శ్రీను,మిరియాల వెంకటరమణ మాట్లాడుతూ సుఖ సంతోషాలతో,శాంతి సౌభాగ్యాలతో,సిరి సంపదలతో తులతూగేలాగా ఆ దుర్గమ్మ ఆశీస్సులు తమ గ్రామంపై ఉండాలని కోరుకున్నట్లు మీడియాకు తెలిపారు.తమ పిలుపు మేరకు వచ్చిన ఎమ్మెల్యే సత్యప్రభకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తర కంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,అడ్డాల త్రిమూర్తులు, రామిశెట్టి శ్రీనివాస్,బండి సుబ్బారావు,గవిరెడ్డి మాణిక్యం,మండా బాబ్జి,దువ్వా గంగబాబు,బద్దేటి శ్రీను,బద్దేటి ముసిలి,కర్రి శ్రీరామ్ దుర్గ,పసుపులేటి అప్పారావు,రావూరి నాగేశ్వరరావు,ఆలయ కమిటీ సభ్యులు చిన్న శంకర్లపూడి గ్రామ యూత్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దనాపల్లి లో స్వస్త్ నారి సశక్త్ పరివార్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని కూటమిపార్టీ శ్రేణులు సోమవారం అన్నారు.ఈసందర్భంగా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి సూచనలతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభయాన్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారము పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వైద్య శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు పలు రకాల ఉచిత వైద్య పరీక్షలు అందించారు.ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమము ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళలలుకు స్క్రీనింగ్, రక్తపోటు, మధుమ్యాహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, మొదలగు వ్యాధులకు డాక్టర్స్ బి రాంబాబు నాయక్, పి కృష్ణ ప్రసాద్ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు.అవసరమగు మందులను రోగులకు అందించారు. ఐసీడీఎస్ అధికారులు ఆధ్వర్యంలో పౌష్టికాహార మసోత్సవాలలో భాగంగా ప్రీస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్నారుల తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించారు పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక నేతలు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి, నాయకులు సుంకర సత్యనారాయణ పంచాయతీ పాలకవర్గ సభ్యులు.వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కే దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ సూపర్వైజర్ చక్రవేణి,అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుంది

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ లో మీకు అన్యాయం చేసిన వారి పేర్లను నమోదు చేస్తే, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు తగు న్యాయం జరుగుతుందని, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మాదిరెడ్డి సత్తిబాబు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశానుసారం వీఆర్పురం మండలంలో పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు మండల నాయకులు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు, డిజిటల్ క్యూఆర్ కోడ్ను సోమవారం ఆవిష్కరించారు. ఇబ్బందులకు గురిచేసిన తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పార్టీ కార్యకర్తలుకు జగనన్న భరోసా ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల గంగయ్య, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు పోడియం గోపాలరావు, జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, మండల నాయకులు చిన్న మట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, పిసా కమిటీ సభ్యులు మరియు మండల నాయకులు బంధం రాజు, కోటం జయరాజు, మండల నాయకులు వడ్డాణపు చిన రాజారావు, మండల నాయకులు బంధం రాజు, ఉపసర్పంచ్ ముంజుపు రాము, మండల నాయకులు మోడెమ్ నరేష్, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, జొన్నాడ నాగేశ్వరరావు, కడుపు బాలు, ముత్యాల జయరాజు, ముత్యాల రాంబాబు, కడుపు సిద్దు, గూటలా బలరాం, నాలారపు లక్ష్మణరావు, గుంపునపల్లి చైతన్యా, గుంపెనపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి.జగ్గంపేట.



స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం గండేపల్లి మండలం య ల్లమిల్లి గ్రామానికి చెందినకీర్తిశేషు స్వర్గీయ సుంక విల్లి వెంకట్రావు సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు యల్లమిల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కోర్పు సాయి తేజ, పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పీలా మహేష్, రాయి సాయి, దేగల సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, సాంబతుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, బోండా శ్రీనుబాబు, ఎండి కాజా, హరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పూనెం సత్యనారాయణ స్థూపం నిర్మాణం కోసం భూమి పూజ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కీ.శే.కామ్రేడ్ పూనెం సత్యనారాయణ ప్రథమ వర్థంతి ది 23.10.2025 న జరగనున్న కారణంగా, సోమవారం రేఖపల్లి ప్రధాన సెంటర్ నందు స్థూపం నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంనీ, సత్యనారాయణ కుమారులు పూనెం కిరణ్ కుమార్, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ లు కొబ్బరికాయ కొట్టి స్థూపం పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు సున్నం రాజులు, మండల కార్యదర్శి పులి. సంతోష్ కుమార్, మండల నాయకులు పంకు సత్తిబాబు, పొడియం శ్రీరామమూర్తి, గుండిపూడి లక్ష్మణరావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, శీరపు తాత బాబు, సోడి మల్లయ్య, కుంజా కన్నయ్య, సారా పాండురాజు, పులి సీతమ్మ, ఖాదర్ బాబు, చిక్కాల పద్మారావు, గ్రామస్తులు జంగం మాధవరావు, జంగం మోహనరావు, తలగాని రామచంద్రం, గూటాల. జ్యోతయ్య, గూటాల శివ, రిపోర్టర్స్ ఇబ్రహీం, ప్రగిళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పీవో కు వినతిపత్రం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండల ప్రజల సమస్యల జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు సోమవారం చింతూరు ఐటిడిఏ పీవో శుభమ్ నౌక్వాల్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. వరదలు రావటం వలన వరి నాట్లు వేసిన పొలాలు నీటమునిగి నష్టపోయి రైతులు నష్ట పోయారని, రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, 41.15 కాంటూరు సంబంధించిన నిర్వసి తులకు ఇచ్చిన పునరవాస కాలనీలు అసంపూర్తిగా ఉన్నాయి అలాగే మౌలిక సదుపాయాలు కల్పించాలనీ, వరద బాధితులకుఇవ్వాల్సిన 25 కేజీల బియ్యం, నగదు ఇంతవరకు ఇవ్వలేదు కావున తక్షణమే ఇప్పించాలని, పోలవరం నిర్వసితులకు భూమికి భూమి ఇచ్చిన భూములలో రాళ్లు మోట్లు ఉన్నవి వాటిని తీయించి సదును చేసి ఇస్తాము అన్నారు కానీ ఇంత వరకు ఆ భూములలో రాళ్లు మోట్లు తీయలేదు అని, మండలంలో ఉన్న నిర్వాసితుల పునరవాస కాలనీలను వచ్చే సంవత్సరం వరదలకు ముందే పునరవాస కాలనీలు పూర్తి చేయాలని, అన్నవరం బ్రిడ్జి కూలిపోవడం వలన రహదారి లేక 40 గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేక చదువుకునే విద్యార్థులు, వ్యాపార స్తులు, వైద్యం కోసం హాస్పిటల్ కి వెళ్ళే ప్రజలు చాలా ఇబ్బంది పడుతు న్నారనీ, కావున బస్సు వెళ్లే రూట్ చింతూరు నుండి చింతరేగుపల్లి మీదుగా పెద్దమటపల్లి నుండి ఉమ్మడివరం గ్రామంలో నైట్ బస చేసి మరల తెల్లవారుజామున నాలుగు గంటలకు తిరిగి వెళ్లే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని పీవో ని వారు కోరారు. ఈ సమస్యలన్నింటికీ చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## విద్యార్థులు శ్రద్ధతో వృత్తి విద్యా శిక్షణ పొందాలి

ప్రజాభూమి, వీ.ఆర్.పురం

విద్యార్థులు శ్రద్ధతో వృత్తి విద్యా శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం అజయ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు , సమగ్ర శిక్ష ఆధ్వర్యములో ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్య కోర్సులు చదువుతున్న విద్యార్థులకు, దసరా సెలవుల్లో రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్య శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ భాగములో స్థానిక వి.ఆర్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఎలక్ట్రానిక్స్ మరియు ఆటోమోటివ్ విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యములో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని హెచ్ ఎం అజయ్ కుమార్, వృత్తి విద్య అధ్యాపకులు వెంకటక్రిష్ణ ( ఎలక్ట్రానిక్స్) మరియు నవీన్ కుమార్ (ఆటోమోటివ్) పర్యవేక్షించారు, విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పొంది , వృత్తి విద్య శిక్షణ రంగాల్లో ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని హెచ్ఎం సూచించారు.



# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం, 30 సెప్టెంబర్, 2025


## సరస్వతీ దేవి అలంకారంలో దుర్గామాత

### చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





ప్రజా భూమి,లేపాక్షి

ప్రపంచ పర్యాటక చిత్రపటం లో పేరెన్నిక గన్న లేపాక్షి వీరభద్రాలయంలో వెలసిన దుర్గాదేవి సోమవారం భక్తులకు సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చింది. వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని వివిధ రకాల పుష్పాలతో సరస్వతీ దేవిగా తీర్చిదిద్దారు. మూలా నక్షత్రంలో సరస్వతి దేవికి ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూలా నక్షత్రంలో దుర్గాదేవిని సరస్వతీ మాతగా అలంకరించి విశేష పూజలు చేయడం విద్యార్థులకు శుభదాయకమన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజు భారీ ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి,రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప,టిడిపి కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, జనసేన కన్వీనర్ బాలాజీ, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి, నాయకులు మంగేష్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దుర్గాదేవిని, వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు.

## కుర్లపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టూరిజం శాఖ డైరెక్టర్



ప్రజా భూమి,లేపాక్షి

మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామంలో సోమవారం రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. డీలర్ షకూర్ స్టోర్ పరిధిలోని కుర్లపల్లి గ్రామంలో రేషన్ కార్డుల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం రేషన్ పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను అమలులోకి తెచ్చింది అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేస్తే రేషన్ కార్డులో లబ్ధిదారుల జాబితా వస్తుందన్నారు. డీలర్ సమాచారం తెలుస్తుందన్నారు. ఆ కుటుంబానికి వచ్చే రేషన్ వివరాలు పూర్తిగా తెలుస్తాయన్నారు. దీంతో రేషన్లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది అన్నారు. రేషన్ కార్డును కూడా గుర్తింపు కార్డుగా తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డులపై వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని లబ్ధిదారులే తిప్పి కొట్టాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులతో పాటు రేషన్ కార్డుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయంలో మాజీ ఎంపీపీ అన్నదానం



ప్రజా భూమి,లేపాక్షి

శిల్ప, చిత్రకళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో సోమవారం మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.మూలా నక్షత్రంలో దుర్గాదేవిని సరస్వతి దేవిగా అలంకరించారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జయప్ప, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, వీరభద్ర అన్నదాన ట్రస్ట్ అధ్యక్షులు రాంప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు మంగేష్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి యేట శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఒక రోజు అన్నదాన కార్యక్రమాన్ని చాలా సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సదాశివరెడ్డి, నరసింహమూర్తి లతో పాటు పలువురు పాల్గొన్నారు. భక్తులకు భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## 865 మందికి అన్నదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం 865 మందికి అన్నదానం నిర్వహించారు. 391 వ రోజు నిత్య అన్నసంతర్పణలో భాగంగా సేవాకర్తలు జయకుమార్, లక్ష్మి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, అలాగే ఎన్టీవీ రమేష్ కుమార్తె దేవీ శ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసమితి ప్రతినిధి రవిశంకర్ మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ప్రతిరోజు మధ్యాహ్నం వేళలో ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతలు సహకరిస్తే భవన సముదాయాన్ని సైతం నిర్మిస్తామని తెలిపారు. అన్నదానానికి సహకరిస్తున్న సేవాకర్తలు అందరికీ శ్రీక్షేత్రం కైవారం తాతయ్య ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లన్న తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారాత్సోవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### చైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, 9మంది సభ్యుల ప్రమాణ స్వీకారం

### స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన అనంతపురంలోని మొదటి రోడ్డులోని శ్రీకాశీవిశ్వేశ్వర కోదండరామాలయాన్ని రూ.4.50కోట్లతో పునర్నిర్మిస్తామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన సతీమణి శ్రీలక్ష్మితో కలసి కాశీ విశ్వేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ నూతన ఛైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరిని ఎంపిక చేశారు. మొత్తం 10 మంది సభ్యులతో కమిటీని ఎంపిక చేశారు. కాశీ విశ్వేశ్వర కోదండ రామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా అమిలినేని నరేంద్ర చౌదరి, ఆలయ కమిటీ సభ్యులుగా దొండ్లగు రాజు, బోయ వెంకటరమణమ్మ, దేవరకొండ రత్నమ్మ, వనితా బాయ్, సోంపల్లి చరణ్ తేజ్, ఆదిశేషయ్య, రాధా, బ్రహ్మకల్ అనంత కుమారి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కిషోర్ కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం తర్వాత ఛైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ సహకారంతో ఆలయ కమిటీని ఘనంగా ఎంపిక చేసినట్టు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒక పండుగ వాతావరణంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగిందన్నారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబుని అడిగిన వెంటనే రూ.4.50కోట్లు మంజూరు చేశారన్నారు. ఇందులో 20శాతం దాతల సహకారం అవసరం ఉంటుందన్నారు. సీఎం చంద్రబాబు 14వ సారి తిరుమలలో పట్టువస్త్రాలు సమర్పించారని.. ఇది ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి జిల్లా కేంద్రం, ముఖ్య పట్టణాల్లో టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయలు నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు., డి. రాజా హెూన్నూర్, గోవింద్ ప్రసాద్, శ్రీనివాసులు, జగన్, ఆర్కె కృష్ణమూర్తి, సత్య రామ్, నాగార్జున, ఆదిశేషు, కృష్ణమూర్తి, అతావుల్లా, దేవప్రసాద్, నాగరాజు, హైదరాబాద్ వాసులు రవి, నేత్ర, భరత్, ఆలయ కమిటీ సభ్యురాలుగా ఎంపికైన బిఎస్ అనంత కుమారి (కృష్ణమూర్తి, కిట్టు సతీమణి) కు ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, అర్బన్ బ్యాంక్ చైర్మెన్ జె ఎల్ మురళీధర్, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపుటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, డైరెక్టర్లు చల్లా లక్ష్మీప్రసాద్, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## వైకాపా కౌన్సిలర్లకు ప్రాధాన్యత లేదు..

### -కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించిన వైకాపా సభ్యులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వార్డుల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారానికి నోచుకోవడం లేదని, సచివాలయ సిబ్బందిపై తెలుగుదేశం పార్టీ సభ్యులే పెత్తనం చెలాయిస్తున్నారని వైకాపా వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ సందర్భంగా తొలుత మున్సిపల్ అధికారి అజెండా వివరిస్తుండగా ఇటీవల సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులోఉండడం లేదని, గంటల కొద్దివేచి ఉన్నా పట్టించుకొనే నాథుడే కరవయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ఆ ప్రాంతం కౌన్సిలర్ గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అలాంటప్పుడు సచివాలయాలు ఎందుకని 29వ వార్డు వైసిపి కౌన్సిలర్ రోషన్ అలీ సమావేశంలో మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలోఎంతో దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టిన సచివాల వ్యవస్థను కూటమి ప్రభుత్వం అస్తవ్యస్తంగా మార్చుతోందని విమర్శించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేకపోవడంతోపాటు కౌన్సిలర్లకు ఏమాత్రం సమాచారం ఇవ్వడం లేదని, వైసీపీకి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ లతోపాటు వైసీపీ కౌన్సిలర్లు వాపోయారు. ఆయా ప్రాంతంలోని టిడిపి నాయకులకు ప్రాధాన్యతిస్తూ ప్రజలచే ఎన్నుకోబడ్డ వైసిపి కౌన్సిలర్లకు ఏమాత్రం గౌరవం లేదని, ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అంటూ మండిపడ్డారు. గత వైసిపి పాలనలో కూడా మీరు కూడా ఈ రకంగానే వ్యవహరించారని టిడిపి కౌన్సిలర్లు సమాధానం ఇవ్వడంతో ఇరు పార్టీల కౌన్సిలర్ల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో కౌన్సిలర్ సమావేశం గందరగోళం మధ్య సాగింది. అభివృద్ధి కార్యక్రమాల్లో పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారని, అంతా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, అలాంటప్పుడు ఇక్కడ ఎందుకు ఉండాలని, అంతే కాకుండా తమకు గౌరవం ఇచ్చేవరకు సమావేశానికి రామంటూ వైసిపి కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు.

## 67 లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన102 మంది లబ్ధిదారులకు రూ.67 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు.ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ,పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు ప్రభుత్వ దృష్టికి వస్తున్నాయని అన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధి , ఎల్ఓసిల ద్వారా 5.63 కోట్లు లబ్ధిదారులకు అందించామని, ఇవాళ్టి పంపిణీ అయిన 67 లక్షలతో కలిపి మొత్తం 6.31కోట్లు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేశామని వెల్లడించారు.ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కూటమి ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రతి అడుగూ వేస్తోందనితెలిపారు.ప్రజల ప్రాణాలతో సంబంధం ఉన్న ఆరోగ్యరంగానికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సమర్థవంతంగా, సానుకూల ఫలితాలను ఇచ్చే విధంగా వినియోగిసున్నామని,ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం తన కర్తవ్యం అని స్పష్టం చేశారు.

## పేదలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థని కాపాడాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



బత్తలపల్లి మండలంలో ఆర్డిటి హాస్పిటల్ సందర్శించిన అనంతరం మీడియా ప్రతినిధులతో సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన మొదటి దశకములోనే పేదలకు సేవలు చేయడానికి మహారాష్ట్రలోని మన్మాడుకు 1952లోనే ఫాదర్ విన్సెంట్ పెర్రర్ వచ్చారని ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లాకు 1969 లో రావడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 56 సంవత్సరాలుగా విపరీతంగా అన్ని రంగాల్లోనూ సేవలందించిన ఆర్డీటీ సంస్థని ఎప్పటికీ మరిచిపోలేమన్నారు.పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా సేవలందిస్తున్న ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య,చేతి వృత్తుదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కుళ్లాయప్ప,సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్,సన్న పెద్దన్న, నాగభూషణ, ఓబులేసు, ఆదినారాయణ, శ్రీనివాసులు, రవీంద్ర,ఆదెప్ప, రామకృష్ణ,మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ,లింగమ్మ, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవిద్యను కాపాడాలి

### -మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి

### -రాజకీయ పార్టీల ఐక్యవేదిక డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిలుపుదల చేసి వైద్య విద్యను పరిరక్షించాలని ఐక్య రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. వైద్య విద్యను పరిరక్షించాలని కోరుతూ సోమవారం ఎస్ యు సి ఐ పార్టీ కార్యాలయంలో ఆర్ఎస్పీ కార్యదర్శి ఏ. శ్రీనివాసులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో పది మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అనే అంశంపై పెద్ద దుమారం చెలరేగుతోందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రతి జిల్లా కేంద్రంలో ఒక మెడికల్ కళాశాల ఉండాలనే నిబంధనతో కేంద్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను రాష్ట్రంలో ఉన్న కళాశాలలకు అనుగుణంగా 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాలలకు 40:60 ప్రయోజిత పథకం కింద 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణానికి ఖర్చు చేయాల్సి ఉంటుందని, అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్ర నిధులు కాక రాష్ట్ర ప్రభుత్వం రూ.4500 కోట్లు ఖర్చు చేయగలిగితే అన్ని మెడికల్ కళాశాలల పూర్తవుతాయని, దీనిని ఆ కోణంలో ఆలోచించకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలనే ఉద్దేశంతో నిధులు లేవని అసంబద్ధ కారణాలు చెప్పడం సరైనది కాదన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అనే మోడల్ పేరు పెట్టి అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుండడం తగదన్నారు.ఆరోగ్యశ్రీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రతి సంవత్సరం రూ. 6000 నుండి రూ. 7000 కోట్ల వరకు ప్రైవేట్ ఆస్పత్రులకు చెల్లించడం జరుగుతోందని, మెడికల్ కళాశాలలను పూర్తి చేయడానికి రూ.4500 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే పేదవారందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారురాష్ట్ర ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉద్యమంలో కలిసి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యామ్ కిరణ్, ఎస్.యు.సి.ఐ నాయకులు బసవరాజు, గిరీష్, అశోక్, జలసాధన సమితి కార్యదర్శి గంగిరెడ్డి, ఎంఐఎం పార్టీ నాయకులు మున్నా, దళిత సమైక్య అధ్యక్షులు ఎస్.నారాయణ, ఊటూకూరు నరసింహమూర్తి, జై భారత్ భీమ్ రావు పార్టీ నాయకులు ఊటుకూరు నాగరాజు, ఏపీ ఆర్ ఎస్ పార్టీ నుండి కోడుమూరు నౌషాద్, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు రవికుమార్, నాయి బ్రాహ్మణ సంఘం నరసింహమూర్తి, ఎస్ యు సి ఐ నుండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహించడం అభినందనీయం

### -ముగిసిన వాలీబాల్ పోటీలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



యువతను ప్రోత్సహించేందుకు సెలవు రోజుల్లో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని టూ టౌన్ సిఐ అబ్దుల్ కరీం, విశ్రాంత ఎస్సై లోకేష్ పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ క్రీడా మైదానంలో వైకాపా యువ నాయకులు మనోజ్ జూలియట్ (మింటూ) ఆధ్వర్యంలో రెండు రోజుల జరిగిన వాలీబాల్ పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో వారు మాట్లాడుతూ, నేటి యువత విద్య పట్ల నిర్లక్ష్యం చేస్తూ సెల్ ఫోన్లు, సామాజిక మధ్యమాలకు బానిసలవుతున్నారని పేర్కొన్నారు. అలాగే మద్యానికి, మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల నియంత్రణ కోల్పోయి నేరాలకు పాల్పడుతూ, చిన్న వయస్సులోనే జైళ్ల జీవితాన్ని అనుభవిస్తూ తమ విలువైన జీవితాన్ని కోల్పోయి తల్లిదండ్రులకు తీవ్ర ఆవేదన కలిగించడం చాలా బాధాకరమని తెలిపారు. పాఠశాల ఉన్నత విద్య దశలోనే విద్యార్థి దశలోనే శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఔత్సహిక క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడం కోసం హిందూపురం పట్టణంలో మింటూ పలుమార్లు క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. విజేతలకు సీఐ తదితరులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ ఉదయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న కొండప్ప, వెంకటేష్, బ్రహ్మయ్య, మహేష్, రామాంజినేయులు, నరసింహమూర్తి, శివ, దాదా ఖలందర్, రైల్వే పోలీస్ శీన, సిరాజ్, ఉమర్ ఫరూక్, శ్రీరాములు, శాంతరాజు, శ్యామ్ బాబు, లోహిత్, కుట్టి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇడప బత్తిని ప్రసాద్

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం న్యాయవాదులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని అఖిల భారత న్యాయవాదుల ( ఐలూ) సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇడపబత్తిని ప్రసాద్,బార్ అసోసియేషన్ ట్రెజరీ అబ్దుల్ సాబ్ లు పేర్కొన్నారు.. వారి సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే శాంతియుత నిరసన కార్యక్రమాలకు సంబంధించి సోమవారం కోర్టు ఆవరణంలో కరపత్రాల విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి ఐలూ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈసందర్భంగా ఐలూ నాయకులు వీరమాసప్ప,సతీష్ లు మాట్లాడుతూ,

గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో నేస్తం ద్వారా జూనియర్ న్యాయవాదులకు రూ.5 వేలు గౌరవ వేతనం ఇవ్వడం జరిగిందని అయితే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం న్యాయమిత్ర పథకం ద్వారా రూ.10 వేలు: ఇస్తామని హామీ ఇచ్చి పట్టించుకోవడం లేదన్నారు. రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి ఆర్థిక తోడ్పాటు తోపాటు 5లక్షలతో ఆరోగ్య భీమా రూ.15 లక్షలతో ప్రమాద భీమా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి 15 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలిపారు. న్యాయస్థానాల్లో మౌళిక సదుపాయాలు, డిజిటల్ లైబ్రరీ, జ్యుడిషియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్,జూనియర్ న్యాయవాదలకు వృత్తి లో స్థిర పడటానికి లాప్ టాప్ ప్రింటర్ లు వడ్డీలేని రుణాలు సబ్సిడీ తో అందించాలని హెల్త్ కార్డుల మంజూరు డెత్ బెనిఫిట్స్ తెలంగాణ తరహాలో అమలు చేసి న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే తీసుకు రావాలని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ తలపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు నరసింహమూర్తి, పెద్దన్న,రవి, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి

### సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబా లకు అండగా సీఎం సహాయనిధి నిలిచిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో 52 మంది లబ్ధిదారులకు దాదాపు 40 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబా లకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాల కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని,ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని రామగోపాల్ రెడ్డి తెలిపారు.అర్హులైన మధ్యతరగతి పేద కుటుం బాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసు కోవాలని, మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో రమణా రెడ్డి, సుబ్బారెడ్డి, జయచంద్రా రెడ్డి , గంగిరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, తాళపల్లి వెంకటేశ్వర రెడ్డి,జ్ఞానేశ్వర్ నాయుడు, ముచ్చుమర్రి మహేష్, నరసింహారెడ్డి, మల్లెల శ్రీను, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎనిమిదవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారు సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను వారు అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## వైసీపీ కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్



ప్రజాభూమి ఒండిమిట్ట:

వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి డిజిటల్ బుక్ ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద మండల స్థాయి వైఎస్సార్సీపీ నాయకుల సమక్షంలో వారు ఈ డిజిటల్ బుక్‌కు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, "కేవలం కూటమి నాయకుల వల్ల మాత్రమే కాకుండా, కొన్ని ప్రభుత్వ శాఖల అధికారుల వల్ల కూడా కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి వారికి ఇది ఉపశమనంగా ఉంటుంది. ఎవరైనా ఇబ్బందిలో ఉన్న కార్యకర్తలు తమ వివరాలు ఈ డిజిటల్ బుక్ ద్వారా నమోదు చేయవచ్చు. తరువాతి చర్యలు పార్టీ నేతల పర్యవేక్షణలో జరుగుతాయి" అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, టెక్కలి శివారెడ్డి, కూండ్ల ఓబుల్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, నాగార్జున రాజు, తుమ్మలపెట్ట శీను, సుబ్బారెడ్డి, మహమ్మద్ రఫీ, సత్తార్, లక్ష్మీనారాయణ, మురళి, మదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కత్తి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవిమాత శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనం

ప్రజా భూమి ఒంటిమిట్ట:




ఒంటిమిట్ట గ్రామంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రుల సందర్భంగా అమ్మవారు ఈ రోజు "శ్రీ సరస్వతి దేవి" అలంకారంలో భక్తులకు మంగళ దర్శనం ఇస్తున్నారు. విద్యాదాయినిగా, జ్ఞానస్వరూపిణిగా అమ్మవారి ఈ రూపం భక్తులను ఆకట్టుకుంటోంది రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం, వేద మంత్రోచ్ఛారణలతో మంత్రపుష్పం, దశహారతులతో మంగళహారతి నిర్వహించబడనుంది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరగనుంది స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు శ్రద్ధాభక్తులతో జరుగుతున్నాయి. ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. అలంకారంలో అమ్మవారి దివ్య దర్శనం తీసుకునేందుకు సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు ఉత్సవాలన్నీ సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## ఓట్ల చోరీని అరికట్టాలి: మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేసే ఓట్ల చోరీని, ఓటర్ల జాబితాలో అవకతవకలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి కేంద్ర ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం పులివెందుల నగర అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి అధ్వర్యం లో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణవాయువు అని ,అటువంటి ఎన్నికలకు అవకతవకలు లేని సక్రమమైన ఓటర్ల జాబితా గుండె కాయ లాంటిదని వారన్నారు.దురదృష్టవశాత్తు ఓటరు జాబితా తప్పుల తడకగా తయారు అయిందని ,ఎన్నికల్లో డబ్బు పంపిణీ విచ్చలవిడిగా సాగుతోందని, సైక్లింగ్ ,రిగ్గింగు, దొంగ ఓట్లు వేయడం పరిపాటి అయిందని దీనివలన ప్రజాస్వామ్యం అప హాస్యం పాలవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు .బిజెపికి అనుకూలంగా లేని చోట్ల వ్యతిరేకంగా పడ తాయని ఓటును ఓటరు జాబితాల నుండి తొలగించడం ,బిజెపికి అనుకూలంగా ఉంటుందని అనుకున్న చోట్ల భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పిం చడం పరిపాటి అయిందని వారు అన్నారు. బీహార్ లో బిజెపికి ఓట్లు పడవన్న బూతుల నుండి65 లక్షల మంది ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించారు. ఆన్లైన్ ద్వారా వెరిఫికేషన్ లేకుండా తొలగిస్తున్నారు. బిజెపికి అనుకూలంగా ఉన్నచోట దొంగ ఓట్లను చేర్పించడం సర్వసాధారణం అయిపో యింది అన్నారు.కొన్నిచోట్ల జనాభా కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటున్నారు అన్నారు. ఇంటి నెంబర్ లేకుండా అనేక మంది ఓటర్లు ఉన్నారు అన్నారు ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో అటు టిడిపి, ఇటు వైకాపా ఓటుకు 5000 రూపాయలు పంచడం అందరికీ తెలిసిన విషయమే అన్నారు. దీనివలన ప్రజాస్వామ్యం అపహస్యం అవుతుంది అన్నారు. ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారింది అని అన్నారు .ఎన్నికల కమిషన్ నియామకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం చెప్పుచేతల్లోకి పోయింది అని తెలిపారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం , రాజ్యాంగ పరీక్ష కోసం కాంగ్రెస్ పార్టీ ఈ విషయా లను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో సంతకాల సేకరణ ఉద్యమం దేశవ్యాప్తం గా చేపట్టింది అన్నారు. అందులో భాగంగా ఈనెల 15వ తేదీ నుండి వచ్చేనెల 15వ తేదీ వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది అన్నారు .అందులో భాగంగా సోమవారం పులివెందుల నియోజవర్గం లో, పులివెందుల మునిసిపాలిటీ లోని ఎస్సీ ఎస్టీ కాలనీ లో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండలాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, సింహాద్రిపురం మండలాధ్యక్షులు యడుగురి శ్రీ హర్ష రెడ్డి,జిల్లా కార్యదర్శి రమేష్, మహిళా నాయకులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్రిస్టియన్ కాలనీ ఏర్పాటు చేయాలని టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి క్రిస్టియన్ కాలనీ వాసుల వినతి

ప్రజాభూమి ,వేముల



వేముల లోని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి ఇంటికి వచ్చిన టిడిపి పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జ్ బీటెక్ రవి మండలంలోని పలు సమస్యలను టిడిపి ఇన్చార్జి కి వివరించిన పార్థసారధి రెడ్డి గారి సోదరుడు పేర్ల శేషరెడ్డి త్వరలోనే నూతన క్రిస్టియన్ కాలనీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చిన ఇంచార్జ్ బీటెక్ రవి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి

## శ్రీ సరస్వతి దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పోరుమామిళ్ల యందు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా 8వ రోజు సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం అత్యంత వైభవంగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయము మహిళా మండలి వారు లలితా సహస్ర పారాయణం చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమమునకు ఆరు గంటల నుంచి రాత్రి 10.00గంటల వరకు నూట ఇబ్బంద్రు నగరం వారు దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల వరకు బిందెసేవ ఊరేగింపుగా గ్రామోత్సవం జరిగింది.. ఈ కార్యక్రమం లు ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ - టిడిపి యువ నాయకులు శివకృష్ణా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి మండలం చింతలమడుగు పల్లె గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన వీఆర్వో బషీర్ బాబా తో కలిసి చింతలమడుగు పల్లె గ్రామంలో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల పారదర్శక అమలులో స్మార్ట్ కార్డులు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి కుటుంబానికి ఈ కార్డులు అందడం ద్వారా పథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారుల చేతికి చేరుతుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం టిడిపి కూటమి లక్ష్యమని అన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు దోహదపడుతాయని అన్నారు. అలాగే, ప్రజల సమస్యలు విని వాటి పరిష్కారం కోసం పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం పార్టీ తరపున అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగారెడ్డి ఆదిత్యా రెడ్డి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, నంభూరి సుదర్శన్, శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు రామాంజనేయులు, నల్లమేకల రామాంజనేయులు, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత బిందెసేవ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు

ప్రజాభూమి, పులివెందుల



మూలా నక్షత్రం పురస్కరించుకుని పులివెందుల పట్టణంలో వాసవిమాత బిందెసేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆలయ అర్చకుడు వాసవిమాత బిందెను అలంక రించి, విశేష పూజలు నిర్వహించారు. విందు సేవా కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని బిందెను పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అమ్మవారు, నరసింహ స్వామి, వినాయక స్వామి, కాంతారా వేషధారణ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక అలంకారంతో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్టు అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత బిందెసేవ

### - ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్

ప్రజాభూమి, వేంపల్లె



మూలా నక్షత్రం పురస్కరించుకుని వాసవిమాత బిందెసేవ ని ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆలయ అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వాసవిమాత బిందెను అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. అలాగే బిందెను పెట్టుకుని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అమ్మవారు, నరసింహ స్వామి, వినాయక స్వామి, కాంతారా వేషధారణ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక అలంకారంతో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తోటంశెట్టి చంద్రశేఖర్ వివరించారు.



## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగులు కాదా?

### ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులలో కొందరికి మాత్రమే కొన్ని ప్రయోజనాలు వర్తింపజేయడం సరికాదని ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం కేవలం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానం వర్తింప చేస్తే, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆల్ ఇండియా సర్వీస్ ఉద్యోగులకు మాత్రమే ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ 14% ను వర్తింపజేసేలా జీవో.ఆర్.టి నెంబర్ 1338 మరియు 1793 లను విడుదల చేయడం చాలా అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులందరికీ ఒకే రకమైన ఆర్థిక ప్రయోజనాలను అమలు పరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57 ను అమలు చేయాలని చెప్పి నెత్తి నోరు కొట్టుకుంటుంటే వారి గోడును పట్టించుకోకుండా గత ప్రభుత్వ పెద్దలు కేవలం ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు మాత్రమే వర్తింపజేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం వారి ఉద్యోగులకు ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ 14%ను ప్రతినెల ఉద్యోగుల సిపిఎస్ ఖాతాకు జమ చేస్తుంటే మన రాష్ట్రంలోని లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటు 10 శాతం నుండి 14 శాతానికి పెంచి సిపిఎస్ ఉద్యోగుల ఖాతాకు జమ చేసేలా ఉత్తర్వులు వెలువరించాల్సింది పోయి, ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఆల్ ఇండియా సర్వీసు ఉద్యోగులకు మాత్రమే ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్ 14% వర్తింపజేసేలా ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2003 డిఎస్సి ఉపాధ్యాయులందరికీ కేంద్ర ప్రభుత్వ మెమో 57ను వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంటును 14 శాతం నాకు పెంచి సిపిఎస్ ఉద్యోగుల ఖాతాలకు జమ చేయాలన్నారు.

## ఒంటిమిట్టలోఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా బిందెసేవ కార్యక్రమం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు మంగళవారం నాడు గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మూలా నక్షత్రం, వృశ్చిక లగ్న సమయాన్ని అనుసరించి అమ్మవారికి నందుబిందె సేవను పురోహితుల మంత్రోచ్ఛారణలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘానికి చెందిన పలువురు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామోత్సవ సందర్భంగా ఆలయ పరిసరాల్లో శుభ్రమైన వాతావరణం నెలకొని, భక్తుల నినాదాలతో ప్రాంతం మార్మోగింది అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు, పుష్పార్చనలు, మంగళవాయిద్యాలతో శోభాయమానంగా దర్శనం కలిగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ, "ప్రతి ఏడాది అమ్మవారి నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నాం. గ్రామోత్సవం నాడు చేసిన నందుబిందె సేవకు విశేష ప్రాధాన్యత ఉంది" అని తెలిపారు.

## సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం

ప్రజాభూమి, పులివెందుల



నల్లచెరువు పల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంఘ చైర్ పర్సన్ నాగెళ్ల అంకిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రంలో అంకిరెడ్డి అధ్యక్షతన మహాజన సభ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా సంఘం నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్, త్రిసభ్య కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సంఘం ద్వారా సభ్యులకు సేవలందించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ నివేదికను చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, టిడిపి ఇన్చార్జి బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఓబుల్ రెడ్డి ,రామచంద్ర, సబ్ డివిజనల్ అధికారి కమల్,సీనియర్ ఇన్స్పెక్ట ర్ శ్రీనివాసుల రెడ్డి,బ్యాంకు మేనేజర్ దస్తగిరి రెడ్డి,సూపర్వైజర్ నాగరాజు, మోపురి దేవస్థాన కమిటీ చైర్మన్ వెంకటరమణారెడ్డి, సీఈవో నాగరాజు రావు సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

### – ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన బీటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీలక్ష్మి వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఇఓ హనుమంతరావు పర్యవేక్షణలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) హాజరయ్యారు. అలాగే దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని, సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, నాయకులు మహమ్మద్ షబ్బీర్, వీరభద్ర, రామగంగిరెడ్డి, శివకృష్ణా రెడ్డి, తెలంగాణవలి, మహమ్మద్, డక్కారమేష్, దాసరి రవిశంకర్, సుష్మా, గాలి హరిప్రసాద్, వెంకటేష్, సుదర్శన్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 30, సెప్టెంబర్ 2025


## ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డు అందుకున్న డిపిఎం ఎ. షణ్ముగం

ప్రజా భూమి ప్రతినిధి- తిరుపతి
ఏరువాక ఫౌండేషన్ వారు నిర్వహించిన ఏరువాక కిసాన్ మహోత్సవం -2025 కార్యక్రమం గుంటూరులోని కేఎల్ యూనివర్సిటీలో సెప్టెంబర్ 26, 27 తేదీలలో రెండు రోజుల పాటు ఎగ్జిబిషన్, చర్చావేదిక - సెమినార్ల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మరియు అనుబంధ రంగాల విభాగాల్లో ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని ప్రోత్సహించేందుకు ఏరువాక ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం వ్యవసాయ వార్షిక అవార్డులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వివిధ అంశాలపై ప్రతిభలను ప్రోత్సహించే విధంగా అవార్డులు అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఏరువాక ఫౌండేషన్ వారు చేపడుతున్నటువంటి కార్యక్రమాలను వారు నిర్వహిస్తున్న మంచి కార్యక్రమాలను ఆయన వివరించారు. ఫౌండేషన్ వారు ప్రతిభావం



తులైన సెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేసి నిష్పక్షపాతంగా అవార్డులను ప్రకటిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగానే 2024 వ్యవసాయ వార్షిక వార్డులు ఆంధ్రప్రదేశ్ విభాగంలో కొంతమందిని ఎంపిక చేసి ప్రకటించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో మహిళా భాగస్వామ్యంతో రైతులను చైతన్య వంతులను చేస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందికి, రైతులకు మరియు మహిళా సంఘ సభ్యులకు నైపుణ్యాలను పెంపొందించే శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి వాళ్ళకు సాంకేతిక సహకారం అందించి ఆ విజ్ఞానాన్ని రైతులకు అందించడం ,బలోపేతం చేయడం వంటి కార్యక్రమలలో మంచి ప్రతిభను కనపరుస్తూ తిరుపతి జిల్లాలో ఎక్కువ మంది రైతులతో పిఎండిఎస్ (ప్రిమాన్సున్ డ్రై షోయింగ్ ) విధానాలను పాటించే విధంగా చేస్తూ, వారికీ తక్కువ ఖర్చుతో నిరంతర ఆదాయం వచ్చే విధంగా ఏటీఎం మరియు ఏ గ్రేడ్ మోడల్స్ రైతులను పాటించే విధంగా చేస్తూ రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించే విధంగా జిల్లాను ముందంజలో నడిపిస్తునందున తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్టు మేనేజర్ ఎ.షణ్ముగం కి ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఏరువాక ఫౌండేషన్ కిసాన్ మహోత్సవం 2025 కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు , ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ అగ్రిమిషన్ శ్రీనివాస్ రెడ్డి, జి డి సి ఎం ఎస్ ఛైర్మెన్ హరిబాబు పెద్దల చేతులమీదుగా ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విస్తరణ అధికారి అవార్డును ఎ షణ్ముగం అందుకున్నారు. పలువురు వ్యవసాయ అధికారు డీపీఎంను అభినందించారు.

## శ్రీ తార నీల సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు కటాక్షం

### 10 సంవత్సరాల లోపు పిల్లలకు శ్రీ మాతాజీ వారు అక్షరాభ్యాసం



ప్రజా భూమి ప్రతినిధి -రామచంద్రపురం
రామచంద్రపురం మండలంలో రాయలచెరువు కట్ట వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠం సోమవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు ఎనిమిదవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ తారా నీలసరస్వతీ దేవికి విశేష పంచామృత అభిషేకం, హెూమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ తారా నీలసరస్వతీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హెూమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. దసరా నవరాత్రులలో మూలా నక్షత్రం సందర్భంగా లిజగద్గురువులు పరమ పూజ్యశ్రీ స్వామివారి దివ్య సమక్షంలో పరమ పూజ్యశ్రీ మాతాజీ వారిచే 10 సంవత్సరాలలోపు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాలనుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమునుపొందారు. భక్తులు అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం కళాకారులచేగాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ తారా నీలసరస్వతీ దేవి రూప అలంకరణలో దర్బారు సేవా నిర్వహించారు



## శ్రీ మహాలక్ష్మీ అవతారంలో అమ్మవారి దర్శనం

### పట్టు వస్త్రాలు సమర్పించిన లీలా కృష్ణ దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రాపురం
రామచంద్రపురం మండలంలోని సూరావారిపల్లి గ్రామంలో ఏక వీర సేవా ఫౌండేషన్ సారధ్యంలో జరుగుతున్న శరన్న దసరా ఉత్సవాల్లో భాగంగా శక్తి స్వరూపిణి,శ్రీ మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా న్యాయవాది మోమిడి లీలా కృష్ణ దంపతులు, తమ గృహం నుంచి బంధుమిత్రులతో కలిసి మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు సురభి గోసంరక్షణ శాలలో ఆలయంలో జరుగుతున్న దసరా మహెూత్సవాలలో భాగంగా అమ్మవారిని ఆదివారం శ్రీ మహాలక్ష్మీ అవతారంలో అలంకరించారు ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా వారిని ఆలయ కార్యనిర్వాహకులు ప్రవీణ్ ,హరి,



యుగంధర్,పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు అనంతరం యాగశాలలో జరుగుతున్న హెూమాల నందు భాగస్వాములు చేసి పూర్ణాహుతి గావించారు అనంతరం ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దసరా మహెూత్సవాలను పురస్కరించుకొని ఈ బహుత్కర కార్యక్రమం నా చేతుల మీదుగా పట్టువస్త్రాలు సమర్పించడం, అదేవిధంగా భక్తులకు అన్నదానం చేయడంతో పాటు అమ్మవారి పూజలో పాల్గొని హారతులు ఇవ్వడం పూర్వజన్మ సుకృతమని అమ్మవారి దివ్య దర్శన భాగ్యం కలిగిందన్నారు అదేవిధంగా లోకం సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు రాష్ట్ర ప్రజలు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మ వారి ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లీలా కృష్ణ పిన్నమ్మ రేవూరి పార్వతమ్మ ఆమె కుమార్తెలు రాజేశ్వరమ్మ, రమాదేవి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల శాఖ మంత్రిని మరియు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్




ప్రజభూమి ప్రతినిధి - నాయుడుపేట
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిని మరియు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్. తెనాలిలోని మంత్రిక్యాంపు కార్యాలయం నందు ఉయ్యాల ప్రవీణ్, నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మంత్రితో భేటీ అయ్యారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు రాజకీయ అంశాల గురించి మరియు పార్టీ కార్యచరణ గురించి నాదెండ్ల మనోహర్ తో ఉయ్యాల ప్రవీణ్ చర్చించడం జరిగింది. అనంతరం మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది...

## మాసాలమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడు పేట
తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని అగ్రహారంపేటలో వెలసి ఉన్న శ్రీ మాసాలమ్మ తల్లి ఆలయంలో పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య. మాజీ శాసనసభ్యులు సంజీవయ్యకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసిన అర్చకులు. మాజీ శాసనసభ్యులు సంజీవయ్య వెంట నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక వైయస్సార్సీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం జయరామయ్య, వైయస్సార్సీపీ బీసీ సెల్ నాయకులు గంధవల్లి సిద్దయ్య, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మీజూరు బాలా తదితరులు ఉన్నారు...

## మానవత్వం ఇంకా బతికే ఉంది

### శిశువుకు ఊపిరి పోసి మానవత్వం చాటుకున్న పారిశుధ్య కార్మికులు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండలంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి ఓ గుర్తు తెలియని యువతి వరదయ్యపాలెం బస్టాండు సమీపంలో ఆడ శిశువుకు జన్మనిచ్చి అనంతరం పట్టణంలోని పద్మావతి ఫ్యాన్సీ స్టోర్ - శరవణ స్టోర్ సమీపంలో రోడ్డు పక్కనే ఇసుకలో పూడ్చి వెళ్లిపోయింది. సోమవారం ఉదయం పారిశుధ్య కార్మికులు ఆ శిశువును గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే హమాలీలు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం 108 అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్య సేవల కోసం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పిల్లల వైద్యులు అందుబాటులో లేకపోవడంతో శిశువును సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. శిశువు చేతికి కుక్కలు కరవడంతో గాయాలు కాగా ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అక్కడి నుంచి తిరుపతి రొయ్య హాస్పిటల్ కి తీసుకెళ్లారు. ఈ ఘటన అమ్మతనానికి మచ్చగా మానవత్వాన్ని సిగ్గుపడేలా చేస్తోందని స్థానికులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల పాటు వైద్య సేవలు ఎవరు అందించారనే కోణంలో దర్యాప్తు జరగాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సంఘటనను వరదయ్యపాలెం పోలీసులు ఏ కోణంలో విచారించైనా ఆపసికందును అతల్లి వడిలో చేర్చాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు...

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 283 అర్జీలు

### - ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో



పాటు ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్సీ, డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. అనంతరం సూపర్ జిఎస్టి, సూపెర్ సేవింగ్స్ అనే గోడ పత్రికలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, డి.ఆర్.ఓ, డిఎల్డిఓ తదితర అధికారులతో కలిసి ఆవిష్కరిస్తూ జిఎస్టి తగ్గుదల పై గ్రామ సచివాలయ వార్డు సచివాలయ స్థాయిలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించి మారుమూల గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు గడప గడపకు వెళ్లి జిఎస్టి తగ్గుదలపై వారికి అర్థమయ్యే విధంగా అవగాహనా కల్పించాలని సంబందిత సిబ్బందిని ఆదేశించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -172, పౌర సరఫరాల శాఖ - 11, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -08, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -08, పోలీసు శాఖ -16, నేషనల్ హై వే -1, విద్యుత్ శాఖ -5, ఏపిఎస్ ఆర్ టి సి -2, ఎంప్లాయ్మెంట్ -1, గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం - 9, హౌసింగ్ -1, ఎం.జి. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.- 1, పబ్లిక్ హెల్త్ -2, భూగర్భ గనుల శాఖ-1, పంచాయతీ రాజ్ -28, వాటర్ రిసోర్సెస్ -1, రిజిస్ట్రేషన్-స్టాంప్స్-4, తుడ-2,ఫ్యామిలీ వెల్ఫేర్ -1, బి.సి వెల్ఫర్ -1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1, రోడ్స్-బిల్డింగ్స్ -1, ఇరిగేషన్ -3, ఐసిడిఎస్ -1, సోషల్ వెల్ఫేర్ -1, డిఆర్డిఏ-1 వెరసి మొత్తం 283 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతున్న పి-4 కార్యక్రమం

### - రాస్ వారి ఆధ్వర్యంలో బంగారు కుటుంబం ద్వారా నూతన సిఎన్జి ఆటోను బాధితునికి అందించిన - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీలోని చైతన్యపురము నందు పి.సతీష్ మరియు కుటుంబ సభ్యులు నివసిస్తూ వృత్తి రీత్యా డ్రైవర్ గా పనిచేస్తున్న సమయంలో అతని రెండు కాళ్లు, రెండు చేతులు తీవ్రంగా పక్షవాతం సమస్య రావడంతో ఆసుపత్రికి సుమారు 20 లక్షల రూపాయలు వరకు ఖర్చు పెట్టడం జరిగిందని, జీవనం సాగించడానికి వీలు లేని పరిస్థితులలో జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగిందని, తమను ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబసభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందించి డిఆర్డిఏ పిడి శోభన్ బాబుతో మాట్లాడి, వారు రాస్ స్వచ్ఛంద సంస్థను సంప్రదించి ఆర్థిక చేయూత అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న బంగారు కుటుంబం దత్తత కార్యక్రమంలో భాగంగా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో కొత్తగా చేపట్టిన బంగారు కుటుంబాల క్రింద కలెక్టర్ గారి సూచనల మేరకు వారి దంపతులకు రాస్ సంస్థ ద్వారా కొత్త ఆటో వాహనమును 29.09.2025 నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, కలెక్టరేట్ ఆవరణం నందు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరత్నం మరియు డిఆర్డిఏ పిడి శోభన్ బాబు చేతుల మీదుగా సతీష్ కుటుంబ సభ్యులకు నూతన సిఎన్జి ఆటో తాళాలను అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడతూ సతీష్ ఆర్థిక పరిస్థితిని గమనించి వారికి ఆర్థిక సహాయం చేయాలనే దృక్పదంతో రాస్ వారి సహాయ సహకారాలతో సతీష్ కుటుంబానికి జీవనోపాధి కల్పించుటకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, కావున ఇకమీదట ఎలాంటి రుణాలు చేయకుండా ఈ అటో ద్వారా ఆర్థికంగా పరంగా మెరుగుపడి మీ కుటుంబాన్ని, పిల్లలను బాగా చదివించి వారికి మంచి భవిష్యత్ కలిగించేలా నడుచుకోవాలని సతీష్ కు తెలిపారు. అనంతరం రాస్ సంస్థ నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణముఖి నది ప్రాంతాన్ని కాపాడండి - సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు, యోగి మల్లవరం,కేసీపేట సమీపంలో స్వర్ణముఖి నదిలో అధికార పార్టీచెందిన నేతలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు దర్జాగా నది నడిబొడ్డున పిల్లర్లు వేసి నిర్మాణాలను సాగిస్తున్నారు. వీరి పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం తిరుపతి రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినత పత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ జయ చంద్ర, తిరుపతి రూరల్ కార్యదర్శి కే సుమన్ తదితరులు సమర్పించారు. స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతం ఆక్రమణ గురవుతుంది. వేరే సర్వే నెంబర్ల పేరుతో ప్రాంతాల్లో ఆక్రమించి కోట్ల రూపాయలు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. వీటిని తక్షణమే తొలగించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని సి. పి. ఎం కోరుతున్నారు. హైదరాబాదులో హైడ్రాలాగా తిరుపతిలో కూడా స్వర్ణముఖి లో నదిని కాపాడాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది విలువైన ప్రభుత్వానికి సంబంధించినటువంటి భూములను రక్షించుకున్న పోతే భవిష్యత్తులో సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుంది. కాబట్టి స్వర్ణముఖి నదిని కాపాడాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుంది.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

మంగళవారం 30, సెప్టెంబర్ 2025

# మహిళల ఆరోగ్యం కోసమే స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ - పి.హెచ్.సి వైద్యాధికారిణి పద్మావతి

## మహిళలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా స్వస్థ్ నారీ అభియాన్ - ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి కుటుంబాలను స్వశక్తిగా బలోపేతం చేయడమే లక్ష్యం





ప్రజాభూమి ప్రతినిధి – లిచిట్టమూరు తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని ఆరూరు గ్రామంలో స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చిట్టమూరు మండలం ఆరూరు సచివాలయంలో పి.హెచ్.సి వైద్యాధికారిణి పద్మావతి, వైద్య బృందంతో ఈ మెడికల్ క్యాంపును టిడిపి మండల కార్యనిర్వహణ కార్యదర్శి ఆరూరు గిరినాయుడు, ఆరూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తు రాజా, గ్రామ సర్పంచ్ కాకి చెంగమ్మ భర్త ఏడుకొండలు, సోమవారం ప్రారంభించడం జరిగింది. ముందుగా క్యాన్సర్ నివారణకు వారంతా ప్రతిజ్ఞ చేశారు.

అలాగే అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార కిట్లను గర్భిణీలకు సీమంతోత్సవం నిర్వహించి అందజేశారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి వైద్యాధికారిణి పద్మావతి మాట్లాడుతూ.. మహిళలు కేన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మెరుగైన చికిత్స పొందవచ్చని సూచించారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో , చిట్టమూరు పి.హెచ్.సి వైద్యాధికారిణి పద్మావతి, సి.హెచ్.ఓ బాబురావు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, లు, హెల్త్ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు...

# డిజిటల్ బుక్‌ను వైసీపీ నాయకులు ఉపయోగించుకోండి : కిషోర్ యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్ వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ డిజిటల్ బుక్ ను ఉపయోగించుకోవలసినదిగా నాయుడుపేట మండల అధ్యక్షులు కిషోర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూ టమీ ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజలను సూపర్ సిక్స్ అని చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఈ రాష్ట్రంలోని బడుగు బలహీన ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనగదొక్కడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కూడా ప్రైవేట్ పరం చేయడానికి వెనుకాడట్లేదని తెలిపారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటువరం చేసినట్లయితే ఎంతోమంది బడుగు,బలహీన ప్రజలు డాక్టర్లు అవడానికి తగినంత డబ్బు లేక వారికి అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం నడిపినట్లయితే ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవడానికి అవకాశం ఉండేది అవకాశాన్ని చంద్రబాబు నాయుడు బడుగు,బలహీన ప్రజలకు దూరం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రతి ఒక్క ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను తీసుకొచ్చినప్పుడు దాన్ని కూడా కూ టమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గ ప్రజలకు ఆంగ్ల విద్య ఎందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అవగాహన చేశారు. అన్యాయానికి గురైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచేందుకు భరోసా కల్పించేందుకు వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్ ను ఏర్పాటు చేయడం జరిగింది దీన్ని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియపరిచారు. రానున్న 2029 సంవత్సరంలో మన ప్రభుత్వం వస్తుంది అప్పుడు అన్యాయంగా కేసు పెట్టిన అధికారుల పైన చర్యలు తీసుకోవడానికి ఈ డిజిటల్ బుక్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

# కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

- డిజిటల్ బుక్ స్కానర్ ఆవిష్కరించిన డాక్టర్ సునీల్ కుమార్
- కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – బంగారుపాళ్యం: వైఎస్సార్ సిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ అండగా నిలబడుతుంది అని పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్. బంగారుపాళ్యం మండలంలోని పాలేరులో సోమవారం డిజిటల్ బుక్ స్కానర్ ని ఆవిష్కరించిన పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్. ఈ కార్యక్రమంను మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైయస్సార్ సిపి నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం జరిగినదన్నారు. రోజులు తరబడి జైళ్ళ పాలు చేస్తున్నారన్నారు. వీటిని సాక్షాలతో డిజిటల్ బుక్ లో నమోదు చేసుకునే అవకాశం పార్టీ అధ్యక్షులు కల్పించారన్నారు. ఇది రెడ్ బుక్ లాంటిది కాదని డిజిటల్ లైబ్రరీల పని చేస్తుందన్నారు ఆన్లైన్ ద్వారా కూడా ఇబ్బందులు నమోదు చేసుకోవచ్చన్నారు. ఇది ప్రతి కార్యకర్తకు జగనన్న ఇచ్చే నమ్మకం రక్షణగా అభివర్ణించారన్నారు. వైసిపి కార్యకర్తలను నాయకులను ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరి పేరును డిజిటల్ బుక్ లో నమోదు చేస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత చట్ట ప్రకారం వారందరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. డిజిటల్ బుక్ అంటే కార్యకర్తలు పడే కష్టాలకు ఒక గుర్తింపు కోసం మెమరీ కార్డు లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి సర్దార్, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా ట్రేడ్ యునియన్ ఉపాధ్యక్షుడు అన్ను, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, మండల ఎస్సీ సెల్, యువత, మైనార్టీ, సోషియల్ మీడియా, రైతు విభాగం అధ్యక్షులు నాగరాజా, గజేంద్ర, షాకీర్, అరుణామల్ రెడ్డి, శైలేష్ బాబు, నాయకులు మహేంద్ర, కుమారస్వామి, ఖాదర్, ముబారక్, కుట్టి రాయల్, విజయ్ కుమార్, జగదీష్, తెలగం నాగభూషణం, బాలాజీ రవి,శివా రెడ్డి, చంద్ర, వంశి, కార్తిక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు -2 సచివాలయన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీఓ



ప్రజాభూమిప్రతినిధి – వాకాడు తిరుపతి జిల్లా వాకాడు మండలమునకు నూతనంగా విచ్చేసిన ఎంపీడీవో సాయిప్రసాద్ ఆకస్మికంగా వాకాడు సచివాలయం-2 ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపిడివో సచివాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సిబ్బంది అటెండెన్స్ నందు సంతకాలు చేయకుండ మూమెంట్ రిజిస్టరు నందు ఎక్కడికి వెళుతున్నారో సమాచారం నమోదు చేయకుండా తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించే వారందరిని గుర్తించి షో కాజ్ నోటీసులను జారీ చేయమని పంచాయతీ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. సచివాలయాలను గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, సచివాలయ సిబ్బంది గ్రామాభివృద్ధికి నోచుకోని సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఎంపీడీవో సాయి ప్రసాద్ తెలిపారు. సచివాలయాలకు ఉద్యోగులు విధులకు సమయనికి తప్పకుండా హాజరు కావాలి, అనుమతి తీసుకోకుండా ఇష్టం వచ్చినట్లు సచివాలయ సిబ్బంది ప్రజలకు ఆటంకాలు చేకూరుస్తే ప్రభుత్వ నియమావళి ప్రకారం పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రతి ఒక్క సచివాలయ సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు.

# పోషక విలువలుపై అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు సచివాలయంలో ఎనిమిదవ రాష్ట్ర పోషణ మాసం కార్యక్రమం సోమవారం నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార విలువలపై గర్భిణీలకు మహిళలకు ప్రజలకు తెలియజేశారు, పిల్లలకు పోషకాహారం అందించడం ఎంతో లాభదాయకం ఉంటుందని వారికి తెలియజేశారు. దీనివల్ల పిల్లల ఎదుగుదలకు పోషకాహారం అంత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవన ఎదుగుదలను కొనసాగించాలంటే వారికి పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడీలకు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, పి హచ్ సి డాక్టర్ శంకరయ్య, అంగన్వాడీ టీచర్లు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సేవలో మాజీ ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బహుదూర్‌పేటలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక్ శ్రీనివాసులు. దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఇద్దరికీ దుస్తులతో ఘన సన్మానం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రెసిడెంట్ పురుషోత్తం, దసరా కమిటీ చైర్మన్ మునగల రాకేష్, సభ్యులు కొత్త సురేష్ బాబు, వడ్లపూడి మధు, సుబ్బారావు, ముచేలి నాగేశ్వరరావు, కుందామ్ మోహన్, గునుపూటి బాబు, పులి రామచంద్ర, సూర సురేష్, మున్నా రాయల్, బుల్లెట్ జైశ్యామ్ రాయల్, జీవీకే రెడ్డి, యశ్వంత్, మురళి, లోకేష్, ముద్దమూడి రవి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు మహబూబ్ బాషా ఘన సత్కారం



ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట : రాష్ట్ర నూర్ భాషా సంఘం కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన రేణిగుంట పట్టణ వార్డ్ మెంబర్, జనసేన పార్టీ నాయకుడు మహబూబ్ బాషాను జనసేన మండల కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు దేవళం జగదీష్, మండల ఐటీ కో ఆర్డినేటర్ దీన, మండల కార్యదర్శులు తోట ముఖేష్, చెందిలి గోవర్ధన్, త్యాగరాజులు, కోబాకు పాండు, సెల్వ, కుమార్, మునయ్య, సోము తదితర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకల్యాణ వెంకన్న వసంతోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట లో వెలిసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30గంటల వరకు వసంతోత్సవం వైభవంగా జరిగింది. వసంత ఋతువులో మలయప్ప స్వామికి జరిగే ఉత్సవానికి 'వసంతోత్సవం' అని



పిలుస్తారు. సుగంధ భరిత పుష్పాలను స్వామికి సమర్పించటమే కాకుండా వివిధ రకాల ఫలాలను తెచ్చి స్వామికి నివేదించుట కూడా ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. బ్రహ్మోత్సవాలలో స్వామి, అమ్మవార్లు, ఉదయం, సాయంత్రం అలంకరణలు, వాహన సేవల్లో పాల్గొని అలసి వుంటారు. కావున ఉపశమనం కల్పించేందుకు వసంతోత్సవాలు నిర్వహిస్తారని వేద పండితులు తెలిపారు. వసంతోత్సవంలో భాగంగా చందనంతో పాటు పలురాకల సుగంధ పరిమళ ద్రవ్యాలతో శ్రీ, భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి విశేషంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు, భక్తులు, వాహన మోత దారులతో కలసి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, చెవిరెడ్డి మంజుల దంపతులతో పాటు కుటుంబ సభ్యులు అందరూ ఆహ్లాదకరంగా వసతాలు (గంధం కలిపిన నీళ్లు) చల్లుకున్నారు. వేద పాఠశాల పిల్లలతో కలిసి ఆనందం పంచుకున్నారు.

# పొలం పిలుస్తుంది రా రైతన్న

## -వ్యవసాయ శాఖ అధికారి కె.షణ్ముగం



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు, వి.ఎస్.పురం గ్రామాల్లో వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొలం పిలుస్తుంది రా రైతన్న పేరుతో రైతులను చైతన్యం చేసే సమావేశం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారి కె.షణ్ముగం రైతులకు పంటల పెంపకంలో శాస్త్రీయ పద్ధతుల ప్రాముఖ్యత వివరించారు. విత్తనాల ఎంపికలో నాణ్యత పై రైతులకు మార్గదర్శకాలు అందించారు. పంటలకు సరైన సమయంలో ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. పురుగు మందుల వినియోగం విషయంలో జాగ్రత్తలు సూచించారు. జల వనరుల వినియోగం, తక్కువ నీటితో పంటలు సాగు చేసే పద్ధతులను వివరించారు. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేశారు. పంటల దిగుబడిని పెంచే ఆధునిక పరికరాల గురించి వివరించారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించే మార్గాల పై చర్చించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పంటల రక్షణ పై సూచనలు ఇచ్చారు. రైతులు తమ సమస్యలను అధికారి సమక్షంలో ప్రస్తావించారు. అధికారి అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించారు...

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం..!



ప్రజాభూమిప్రతినిధి– చంద్రగిరి చంద్రగిరి గ్రామ దేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ దేవస్థానము నందు సోమ వారం ఉదయం నూతన పాలక మండలి సభ్యులు ఆంధ్రప్రదేశ్ దేవాదా య ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు ప్రకారం ప్రమాణ స్వీకారం దేవా దాయ శాఖ తనిఖీదారు పి. ఫణి రాజా శమన వారి సమక్షం లోఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. మొదట వారందరూ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత అమ్మవారిగర్భగుడిముందుపాలక మండలి సభ్యులుగా మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఎం .గోపీనాథ్, ఎం.యోగానందం, ఎం .గోపాల్ రెడ్డి, ఆర్ .వెంకట ముని, యు .భారతి,డి .ముని రత్నమ్మ,కే .దుర్గ,పి .పాపమ్మ,జి. దేవి,బి.వి. స్వప్న,ఎక్స్ ఆఫిషియో మెంబర్ గా పి. పద్మావతి ప్రమాణ స్వీకారం చేశారు.ఆ తర్వాత పాలక మండలి చైర్మన్ గా మొక్కల.చంద్రశేఖర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కే. మమత సభ్యులందరికీ శాలువలుకప్పి సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి మమత మాట్లాడుతూ చంద్రగిరిగ్రామ దేవతశ్రీ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారికిసేవ చేసుకునే భాగ్యం కలగడం అదృష్టంగా భావించాలని, భక్తులకు సౌకర్యాలు కల్పనలో చిత్త శుద్ధితో వ్యవహరించి,భక్తుల మన్ననలుపొందాలనినూతన పాలక మండలి సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా పాలకమండలి చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ మాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని కి దేవాదాయ శాఖ మంత్రి కి,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాము అని తెలిపారు.

# కారు ప్రమాదంలో బాలుడు దుర్మరణం



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేట తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ సమీపంలో తుమ్మూరు వద్ద కారు ఢీకొని టి ఆర్యన్ అనే బాలుడు దుర్మరణం చెందాడు. తుమ్మూరు వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద బాలుడు ఆడుకుంటుండగా కారు ఢీ కొనడంతో మృతి చెందినట్లు సమాచారం. బాలుడను ఢీ కొన్న కారు నడిపిన వ్యక్తికి ఎలాంటి లైసెన్సు లేనట్లు స్థానికులు తెలుపుతున్నారు. బాలుడను ఢీ కొట్టిన కారు నడిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు పోలీసులు తెలియజేశారు.

# ఘనంగా రాజశ్రీ బిర్లా జన్మదిన వేడుక

## - కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా జన్మదిన వేడుకలు స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ , తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు హాజరైనారు. మొదటిగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం వెయ్యి మందికి అన్నదాన వితరణ చేసారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి.రాయులు మాట్లాడుతూ పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా 71వ జయంతి వేడుకలను తిరుపతిలో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేస్తూ పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా ఆదిత్య బిర్లా గ్రూపులో వ్యవస్థాపక డైరెక్టర్‌గా ఉన్నారని అలాగే ఆదిత్య గ్రూప్‌కు సంబంధించి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి చైర్మనగా ఉన్నారని ఈ సి ఎస్ ఆర్ ద్వారా దేశంలో అనేకమందికి పేదలకు విద్య వైద్యం సదుపాయాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ పేద ప్రజల అభివృద్ధికి గొప్ప మనసుతో సహాయం చేస్తున్నారని తెలియజేస్తూ అలాగే వీరి కుమారుడు కుమార మంగళం బిర్లాజి ఆదిత్య గ్రూప్ కు చైర్మన్‌గా ఉన్నారని ఆదిత్య గ్రూపు వ్యాపారాలు ప్రపంచంలో 48. దేశాలలో 60 శాతానికి మించి వ్యాపార రంగంలో ఉన్నారని ఆదిత్య గ్రూపులో రెగ్యులర్ ఉద్యోగస్తులు సుమారు రెండు లక్షల పై ఉన్నారని తెలియజేశారు. రాజశ్రీ బిర్లా వారు చేసిన సేవా కార్యక్రమాలకు ఉమెన్ అచీవర్ అవార్డు, సేవ శిరోమణి అవార్డు, సిటిజెన్ ఆఫ్ బాంబే అవార్డు, ది ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు తదితర పురస్కారంలో అందుకున్నారు.అనంతరం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్పి మునికృష్ణ మాట్లాడుతూ నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడుతూ ఈ యొక్క అన్నదాన




కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. తదుపరి బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా జయంతి వేడుకలు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు డాక్టర్ పి.సి. రాయులు ఆధ్వర్యంలో జరగడం నాకు ఎంతో సంతోషంగా తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే రాజశ్రీబిర్లా దేశంలోని పేదలకు ఎంతో గొప్ప సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆమె సేవలను కొనియాడారు. అలాగే కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్టు నిర్వహిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు. ఈ ఈ యొక్క కార్యక్రమమునకు బండి మధుసూదన్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ 2.0 పొస్టర్లను ఆవిష్కరించి - మున్సిపల్ కమిషనర్



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని మేదరమల్లి జనార్దన్ రెడ్డి కాంప్లెక్స్‌లో 2.0 పోస్టర్స్ ను ఆవిష్క రించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఫాజులుల్ల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 ఫలాలను ప్రతి ఒక్కరికి తెలియపరిచే విధంగా పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారి రాజేంద్ర, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు రమణయ్య ప్రవీణ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఊరుకుందమ్మా, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నేత మునిరామయ్యకు నివాళి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్ :

మండలం ఎగువవీధి పంచాయతీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునిరామయ్య ఆకస్మిక మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన వైసీపీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని ధైర్యం చెప్పారు నివాళులర్పించిన వారిలో శ్రీకాళహస్తి మండల వైసీపీ అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నాయకులు నారాయణ, మహేష్, కోటేశ్వరరావు, గున్నయ్య, ప్రతాప్, సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు

జిల్లాలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశ మందిరంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే పోస్టర్ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త జీఎస్టీతో వివిధ పంటల వారీగా సూక్ష్మ సేద్యం సాగు చేయు రైతులకు కలుగు ప్రయోజనాలు ఉద్యానవన శాఖ అధికారులు వివరించాలని తెలిపారు. అక్టోబర్, 19 వరకు జిల్లాలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరుతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి అధికారులను ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలిపారు. ప్రజలు నిత్యం వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ది కలుగుతుందోనని ప్రతీ ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోనగర్ స్థలాలపై రిజిస్ట్రేషన్ల నిషేధం ఎత్తివేత

## - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి ఆటోనగర్ స్థలాల రిజిస్ట్రేషన్లపై అమల్లో ఉన్న22 ఏ నిషేధాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల ఆటోనగర్ యజమానులకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ 1997లో 18.25 ఎకరాల్లో 338 స్థలాలు అభివృద్ధి చేసి వీటిలో 337 స్థలాలు ఆటోమొబైల్ యూనిట్లకు కేటాయించబడ్డాయని, 29.09.2025 నాటికి ఒక్క స్థలం కూడా ఖాళీగా లేదు అని తెలిపారు. 20.10.2018 నుంచి తిరుపతి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్కరంపల్లె గ్రామం సర్వే నం.74/7, మంగళం గ్రామం సర్వే నం.95/2 నిషేధిత జాబితాలో ఉన్నాయని పేర్కొంటూ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని, రెవెన్యూ సదస్సుల్లో అనేకమంది చేసిన విజ్ఞప్తులను పరిశీలించి, సమీక్ష అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీని ద్వారా అనేక పుర ప్రజలకు అనేక ప్రయోజనాలు వస్తాయని తెలిపారు. 337 ఆటోమొబైల్ యూనిట్లు నేరుగా లబ్ధి పొందనున్నాయి. సుమారు 1,500 మంది కార్మికులకు పరోక్షంగా ఉద్యోగ భద్రత లభిస్తుంది. యజమానులు ఇకపై చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. భాగస్వామ్య సంబంధ వివాదాల నుండి రక్షణ లభిస్తుంది. వారసత్వ బదలాయింపు, రుణాల పొందకం, ప్రభుత్వ పథకాలకు అర్హత వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ముక్కంటి సేవలో హిమాచల్ ప్రదేశ్ న్యాయమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

హిమాచల్ ప్రదేశ్ న్యాయమూర్తి జస్టిస్ రంజన్ శర్మ సోమవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేశారు. ఆలయ అధికారులు ఆయనను సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనం, వేదాశీర్వచన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కోర్టు న్యాయమూర్తులు శ్రీనివాస నాయక్, బేబీ రాణి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్ఓ రవి, కోర్టు పర్యవేక్షకులు రవి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎన్ సిడి సెల్‌ను ఏర్పాటు చేస్తాం - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

## -జిల్లాలో విస్తృతంగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఢిల్లీ బృందం పర్యటన

ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు

ప్రజల యొక్క ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని వాటిని ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందజేయుచున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోనే ప్రత్యేక సమావేశ మందిరంలో స్టార్ ఎన్ సి డి అమలు అవుతున్న విధానంపై ప్రాజెక్ట్ బృందం, జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కంట్రోల్ ప్రోగ్రామ్ అంటువ్యాధి లేని జీవనశైలి వ్యాధులు దేశ ప్రజారోగ్య వ్యవస్థకు అనారోగ్యం, మరణాలు, ఆర్థిక భారం రెండింటిలోనూ భారీ ముప్పును కలిగిస్తున్నాయి అని తెలిపారు. వయస్సు, ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా జనాభాలోని అన్ని వర్గాలలో అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం లేకపోవడం జీవనశైలి వ్యాధుల పెరుగుదలకు దోహదపడ్డాయి, 30, నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల ఉత్పాదక వయస్సు గలవారిలో మొత్తం మరణాలలో 52% ఉన్నదని గణాంకాలు చెబుతున్నాయని వివరించారు. చాతి నొప్పి , గుండె నొప్పి ,దయాబెటి, టిబి వ్యాధులు ప్రజలు బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతి క్యాడర్ కి సరైన శిక్షణ ఇవ్వడం, ఎన్ సి డి కేసెస్ రెఫెరల్, ఫాలో అప్ చేయడం, సరైన డేటా ఎంట్రీ



చేయడం, ఎన్ సి డి క్లినిక్స్ అన్ని హాస్పిటల్లో ఏర్పాటు చేయడం చాలా ముఖ్యం అందుకు అనుగుణంగా జిల్లా వైద్య శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ టీంతో కలిసి పనిచేయడానికి త్వరలో ప్రణాళికలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

## -కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో త్రివిక్రమ్, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు





ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

సత్యవేడు మండలంలోని వెంకట రాజుల కండ్రిగ ఎస్సీ కాలనీలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ సమావేశానికి ఇంచార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమానమైన హక్కులను ఇచ్చిందన్నారు. ప్రతి పౌరుని హక్కు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. స్థానికంగా అంటరానితనం, అస్పృశ్యత వంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు ఎవరూ పాల్పడకూడదన్నారు. ఇన్చార్జి ఎంపీడీవో త్రివిక్రమ రావు మాట్లాడుతూ బాల్యవివాహాలను ఎవరు ప్రోత్సహించకూడదన్నారు. ఇతరుల హక్కులకు భంగం కలిగేలా ఎవరు ప్రవర్తించకూడదన్నారు. స్థానిక పోలీస్ కానిస్టేబుల్ ప్రతాప్ మాట్లాడుతూ ఇతరుల ప్రాథమిక హక్కులను ఎవరు అడ్డగించరాదన్నారు. యువత మత్తు పానీయాలకు అలవాటు కాకూడదన్నారు. ఈ సందర్భంగా స్థానికులు గ్రామంలోని త్రాగునీరు కలుషితం అవుతుందని, మురికి కాలవల్లో నీరు చేరి రోడ్డుపై పారుతుందని, స్మశానానికి దారి లేదని తమకు సహాయం చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా అధికారులు త్వరలో ఈ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఓడి జనరల్ ఏడీసీ బీటీ ప్రకాష్, సర్పంచ్ భర్త సుధాకర్ రాజు, వీఆర్వో జగదీష్, వి ఏ ఓ లు రత్నం, విజయ్ కుమార్, పలువురు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

## - పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వచ్చిన వినతలు 292

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 292 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్స్)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు

**మొత్తం 292 అర్జీలు :** ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు రెవిన్యూ, సర్వే శాఖకు సంబంధించి 204, జిల్లా పరిషత్ 1, పోలీస్ శాఖ 6, పంచాయతీరాజ్ 5, దేవదాయ శాఖ 2, వ్యవసాయ శాఖ 3, విద్యాశాఖ 5, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు 4, పౌర సరఫరాల శాఖ 5, డిఆర్డిఏ 28, ఇరిగేషన్ 2, విద్యుత్ శాఖ 3, సర్వ శిక్ష అభియాన్ 3, పశు సంవర్ధక శాఖ 12, గృహ నిర్మాణ సంస్థ 3, ఉద్యాన శాఖ 2, రహదారులు, భవనముల శాఖ 1, ఎంప్లాయిమెంట్ శాఖ 2, ఎంపీడీవో గంగవరం 1 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, డిప్యూటీ కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి -సిపిఐ డిమాండ్



ప్రజాభూమిప్రతినిధి - తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గం తోట్టంబెడు తహసీల్దారు కార్యాలయాలు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు మించల శివ కుమార్, రుద్రపాకు.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలోని భగత్ సింగ్ కాలనీ అమ్మపాలెం కొత్తపాలెం మిట్ట తొండమనాడు పుల్లారెడ్డి కండిగ తదితర గ్రామాలలో అదేవిధంగా తొట్టంబేడు మండలం ఎల్ఐసి కాలనీ ఈదులగుంట తొట్టంబేడు గ్రామాల్లో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలాలు ఎల్ఐసి కట్టపై గత 30 సంవత్సరాల పైబడి అప్పు చేసుకొని ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు గత 20 సంవత్సరాలుగా అద్దెనివాసములో ఉండి కూలీ కెళ్ళి జీవనం గడుపుతున్నటువంటి వారికి ఇంటి స్థలం పక్కా గృహాలకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో 03 సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పై గ్రామాల వారికి ఇంటి స్థలాలు కట్టుకున్న ఇండ్లకు పట్టాలు మంజూరు చేయాలని స్థానిక అధికారులు జనార్దన్ రాజు, భారతి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజయ్య గోపాలు ధనమ్మ సుబ్బమ్మ ధనలక్ష్మి అమరావతి పరశురామయ్య మల్లేశ్వరి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిలీవ్ ఎఫెక్ట్ ట్రస్ట్ అధినేత శరవణను సత్కరించిన శ్రీ శ్రీ కళావేదిక



ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

సత్యవేడు మండలానికి చెందిన బిలీవ్ ఎఫెక్ట్ ట్రస్ట్ అధినేత శరవణను హైదరాబాద్ కు చెందిన శ్రీ శ్రీ కళావేదిక సాహితీ కిరీట అవార్డునిచ్చి సత్కరించింది. హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో శ్రీ శ్రీ కళావేదిక 155వ సాహితీ కిరీట అవార్డు ప్రధాన ఉత్సవంలో భాగంగా శరవణకు ఈ అవార్డు నిచ్చి సత్కరించారు. ఇదే సందర్భంలో శరవణ, లక్ష్మణ్ తో కలిసి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా తన నూతన గ్రామీణ పాటల ఛానల్ అయినా లాసా ట్యూన్స్ లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జానపద గేయ ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదలకు భూ పంపిణీ చేపట్టండి: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఆదిమూలం విజ్ఞప్తి
- భూ సమస్యలపై డిఆర్ఓ, అభివృద్ధి పనులపై డిపిఓకు ఎమ్మెల్యే వినతి
- కెవిబి పురం మార్గంలో ఆర్టీసీ బస్సు వేయాలని ఆర్.ఎంను కోరిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: నిరుపేదలకు భూ పంపిణీ చేపట్టాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ నరసింహులును కోరారు. సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతి లోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్, డిఆర్ఓ లను కలిసి పేదలకు భూ పంపిణీ తో పాటు సత్యవేడు నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు మండలం ఎస్.ఎస్.బి పేటలో సుమారు 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంద ని, ఈ భూమిని అదే గ్రామం, హరిజనవాడలలో భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని






కలెక్టర్, డి.ఆర్.ఓ లను కోరామన్నారు. అలాగే నీరువాయి హరిజనవాడకు చెందిన సి.జే.ఎస్.ఎఫ్ భూములను వారికే పంపిణీ చేయాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టర్, డిఆర్ఓ లకు విజ్ఞప్తి చేశామ న్నారు. సత్యవేడు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, వంతెనలకు త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోరామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఎస్.సి, ఎస్టీ కాలనీలలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లను రద్దు చేయకుండా చూడాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టరు, అధికారులను కోరామ న్నారు. అనంతరం డీపీఓ సుశీల దేవిని కలిసి నియోజకవర్గంలో పంచాయితీ రాజ్ అభివృద్ధి పనులు పురోగతిపై చర్చించామన్నారు. కెవిబి పురం మార్గంలో బస్సు సమస్య పరిష్కరించాలని ఆర్.ఎంకు వినతి ఇవ్వడం జరిగినదన్నారు. పిచ్చాటూరు వయా కెవిబి పురం శ్రీకాళహస్తి మార్గంలో ఆర్టీసీ బస్సు సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జగదీష్ ను కోరామన్నారు. తక్షణం స్పందించిన రీజనల్ మేనేజర్ వెంటనే శ్రీకాళహస్తి ఆర్టీసి డిపో మేనేజర్ కు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని సూచించారు. అలాగే తన వినతులకు జిల్లా కలెక్టర్, డి.ఆర్.ఓ, డీపీఓ లు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, పద్దురాజు, మణి, రవేష్, బాలాజీ, ప్రవీణ్, నాదముని తదితరులు పాల్గొన్నారు.


# హనుమంత వాహన సేవలో అలరించిన నృత్య, కళా ప్రదర్శనలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం ఉదయం నిర్వహించిన హనుమంత వాహన సేవలో దేశం నలుమూలల నుండి విచ్చేసిన ప్రసిద్ధ కళాబృందాలు తమ అద్భుతమైన ప్రదర్శనలతో వాహనసేవకు ఆధ్యాత్మిక శోభను, విశేషమైన కళాత్మకతను తీసుకొచ్చాయి. మొత్తం 26 కళాబృందాలు పాల్గొన్నాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 607 మంది కళాకారులు తమ ప్రదర్శనలను ఇచ్చారు. దేశంలోని 18 రాష్ట్రాల నుండి బృందాలు ఈ సేవలో భాగమయ్యాయి. కేరళ, తమిళనాడు, కర్ణాటక, హర్యానా, ఛత్తీస్‌గఢ్, గోవా, తెలంగాణ, ఒడిస్సా, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, బీహార్, మణిపూర్, పంజాబ్, జమ్ము కాశ్మీర్ వంటి 15కు పైగా రాష్ట్రాల నుంచి వచ్చిన ఈ సాంప్రదాయ నృత్యాలు, ప్రదర్శనలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. కేరళ నుంచి వచ్చిన యక్షగానం (నవదుర్గ), తమిళనాడు నుంచి పాండిచ్చేరి ఫోక్ డాన్స్, మైలట్టం, కర్ణాటక నుంచి పిన్నాల్ ఆండాళ్ డాన్స్ వంటి సాంప్రదాయ నృత్యాలు ఆయా ప్రాంతాల సంస్కృతిని, వైవిధ్యతను కళ్లకు









ప్రదర్శించిన ఉల్లాసభరితమైన నృత్యాలు, హిమాచల్ ప్రదేశ్ సాంప్రదాయ నృత్యాలు, అలాగే ఢిల్లీ నుంచి వచ్చిన చౌమయూర్ బంజ్ ప్రదర్శనలు ఉత్తరాది కళా వైవిధ్యాన్ని చాటాయి. జమ్ము కాశ్మీర్ నుంచి వచ్చిన రౌఫ్ నృత్యం, పంజాబ్ లూధి నృత్యాలు ఉత్తర భారతదేశపు ఉల్లాసభరితమైన జానపద సంస్కృతిని ప్రతిబింబించాయి. ఒరిస్సా నుంచి ప్రదర్శించిన ప్రసిద్ధ సంబల్పూరి నృత్యం ప్రత్యేకమైన గౌటిపు నృత్యాలు కనువిందు చేశాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి పంతి నృత్యం, బీహార్ నుంచి వచ్చిన సమాచకేవ ప్రదర్శనలు మధ్య భారతీయ సాంప్రదాయ శైలిని ఆవిష్కరించాయి. మణిపూర్ నుంచి మైబిజాగోయి నృత్యం ఈశాన్య భారతదేశపు సంస్కృతిని పరిచయం చేసింది. మహారాష్ట్ర నుంచి గొందళ్ నృత్యం,శక్తివంతమైన డ్రమ్ముల విన్యాసాలు ప్రేక్షకులకు ఉత్తేజాన్నిచ్చాయి. గోవా కల్చరల్ డిపార్ట్‌మెంట్ సమర్పించిన గోవా నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శ్రీరామ పట్టాభిషేకం, రామావతారం వంటి పౌరాణిక ఘట్టాలను కళాకారులు తమ కట్టాయి. తెలంగాణ బృందం ప్రదర్శించిన కోలాటం భక్తులను ఉల్లాసపరిచింది. హర్యానా నుంచి నృత్య రూపకాల ద్వారా అద్భుతంగా ప్రదర్శించి, భక్తి భావాన్ని పెంపొందించారు.

# పార్టీ ఇచ్చిన పదవులకన్నా పని చేసిన ఆనందమే గొప్పది

- జీవితాంతం నా కుటుంబం టిడిపి కోసం పని చేస్తుంది
- తెదేపా తిరుపతి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

పార్టీ ఇచ్చిన పదవులకన్నా పార్టీ కోసం పనిచేసిన ఆనందమే నాకు సంతృప్తిని ఇచ్చింది. 1982లో ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన నాటి నుంచి ఇప్పటివరకు టిడిపి బలోపేతానికి కృషి చేస్తున్నాను. నేను నా కుటుంబం జీవితాంతం తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తాం అని టిడిపి సీనియర్ నాయకులు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహ యాదవ్ తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నేటితో పార్లమెంట్ అధ్యక్షులుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్నాను. ఈ కాలంలో నాకు తోడ్పడిన స్థానిక నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. నాపై నమ్మకం ఉంచి



పదవులు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. వార్డు కార్యకర్తగా ప్రారంభించి అనేక పదవుల్లో పనిచేశాను. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం నాకు గర్వకారణం. ఎన్టీఆర్ అభిమానిగా పార్టీలో చేరి, పెద్దన్న చంద్రబాబుతో కలిసి పనిచేసిన అనుభవం ఎప్పటికీ మరువలేనిది.అని గుర్తుచేసుకున్నారు. జిల్లాలోని అనేక నాయకులతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేశానని, వైసీపీ అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగించానని తెలిపారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు పదవులు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కి మరోసారి ధన్యవాదాలు అన్నారు. అలాగే, గత వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లు రాజకీయాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెట్టింది. ఇప్పుడు చంద్రన్న పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా జీవిస్తున్నారు. దసరా వంటి పండుగల సందర్భంలో నిత్యావసర వస్తువులు మొదలుకొని అనేక ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించడం, కరెంట్ చార్జీలు తగ్గించడం ప్రజలకు మేలు చేస్తుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోన్న కుటుంబ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి దేవి గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ ఎల్లమ్మ తల్లి

**– ఉభయదాతలుగా వ్యవహరించిన ఆరూరు భార్గవి,గిరి నాయుడు**

ప్రజభూమి ప్రతినిధి – చిట్టమూరు : మండలం లోని ఆరూరు గ్రామంలో వెలసిన శ్రీ ఎల్లమ్మ పరమేశ్వరి దేవి ఆలయం నందు దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం



నిర్వహించి, పరిమళభరిత పుష్పాలతో శ్రీ అమ్మవారి ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు తాడేపల్లి పవన్ కుమార్ శర్మ మహిళల చే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించడమైనది. త్రిమూర్తుల అంశ, వేదమాత, సకల మంత్ర శక్తి దేవత అయిన సరస్వతి దేవి పూజించడం వలన అవాంఛిత శక్తులు నశించి, శుభఫలాలు సిద్ధిస్తాయని, సరస్వతి దేవి ఆలంకార పూజ, సాధకుని దుర్వ్యవస్థలు తొలగించి, జీవితంలో సకల సౌభాగ్యాలు ప్రసాదిస్తుందన్న నమ్మకం ఉందని తాడేపల్లి పవన్ కుమార్ శర్మ తెలిపారు. మహా చండీ మాత పూజ యొక్క విశిష్టతను గూర్చిఅర్చకులు భక్తులకు తెలియ జేశారు.గిరి నాయడు కుటుంబ సభ్యులుఎనిమిదవరోజు ఉభయదాతలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పూజలో భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు...

## వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు గా ముని కృష్ణారెడ్డి నియామకం

**-ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ**

ప్రజాభూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా ముని కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పట్టణ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా



సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున ఎప్పటికప్పుడు పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తానని, అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పగడాల రాజు, సిరాజ్ భాష, ఉత్తరాజి శరవణ, లక్ష్మీపతి, సురా సురేష్, పెరుమాల్ చౌదరి, గణేష్, బావాజీ, మున్నా రాయల్, కుమార్, ఢిల్లీ బాబు, సాగర్ బి, వెంకీ, కొట్టే శరవణ, జూమ్లేష, కామి వెంకటేశ్వర్లు, గిరి, సి.ఆర్.టి ప్రసాద్, ముద్దమూడి రవి, చెంచయ్య నాయుడు, చుక్కల కిరణ్, కం రాజా, నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి గరుడ వాహన సేవ విజయవంత నిర్వహణపై సీఎం చంద్రబాబు అభినందనలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

అత్యంత విశిష్టమైన తిరుమల శ్రీవారి గరుడ వాహన సేవను అద్భుతంగా నిర్వహించినందుకు టీటీడీ, జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. తన అధికారిక ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ అకౌం ట్ల ద్వారా స్పందించిన ముఖ్యమంత్రి ఈ పవిత్ర గరుడ వాహన



సేవలో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి తరలివచ్చిన 3 లక్షల మందికిపైగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారికి అపూర్వమైన అనుభూతిని అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన టీటీడీ పాలకమండలి, దేవస్థానం అధికారులు, ఉద్యోగులు, శ్రీవారి సేవకులు, జిల్లా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, తిరుమల కొండ పవిత్రతను కాపాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తి పరవశంతో పాల్గొని తరించిన భక్త కోటికి ధన్యవాదాలు తెలిపారు.

## ముట్టెంబాక గ్రామంలో సివిల్ రైట్స్ డే

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

మండలం లోని ముట్టెంబాక గ్రామంలో పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని(సివిల్ రైట్స్ డే)పురస్కరించుకొని ముట్టెంబాక గ్రామ ఎస్సీ కాలనీలో తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు నిమ్న జాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని పేర్కొన్నారు ప్రతినెల చివరి రోజున గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలోని ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రోడ్ల కొరకు ఇళ్ల మంజూరు కొరకు రేషన్ కార్డులు కొరకు తాసిల్దార్ కు విన్నవించడం జరిగింది . కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా కార్యాలయాలకు వచ్చి తెలియజేసిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు ప్రతి ఒక్కరు పిల్లలను బాగా చదివించుకోవాలని పిల్లలు విద్య పరంగా అభివృద్ధి చెందితే తల్లిదండ్రులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్, తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్,ఎంఈఓ నసీంఆలీ,వీఆర్వో హరిబాబు సచివాలయం సిబ్బంది, సర్పంచ్ నల్లారెడ్డి అనిల్ రెడ్డి, మోహనరావు తదితరులు పాలుగోన్నారు.




# ఎం టి ఏ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి

**-రాష్ట్ర అధ్యక్షులు చేమూరు మస్తాన్, జిల్లా కార్యదర్శి జడ చలపతి**

ప్రజాభూమిప్రతినిధి – చిట్టమూరు

విద్యా శాఖలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలని సత్వరమే పరిష్కరించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు బిఎడి చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా నిబంధనలకు అనుగుణంగా ఉత్తర్వులు త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ ను మహాజన టీచర్స్ అసోసియేషన్ కలిసి విన్నవించారు.వెంటనే ప్రభుత్వం సమస్యలపై స్పందించలేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మస్తాన్ మాదిగ చేమూరు, దూడల పెంచలయ్య, పీరయ్య, తిరుపతి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జడ చలపతి, గడ్డం వెంకటేశ్వర్లు,మహాజన టీచర్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు తురిమర్ల దొరబాబు, పెంచల ప్రసాద్, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాకుమాని, జ్యోతి, జిల్లా పాల్గొన్నారు.



# మేరీ వృద్ధాశ్రమంలో బల్లి త్రినాథ్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

నాయుడుపేట పట్టణంలోని మేరీ అనాధ వృద్ధాశ్రమంలో సోమవారం టిడిపి నేత బల్లి ముత్యాలయ్య, మల్లీశ్వరి దంపతుల కుమారుడు బల్లి త్రినాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా త్రినాథ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నేత బల్లి ముత్యాలయ్య మాట్లాడుతూ తన కుమారుడు త్రినాథ్ జన్మదిన వేడుకలు అనాధాశ్రమంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.



# గాయత్రీ దేవి అలంకరణలో ఊరేగిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ..!

ప్రజా భూమి, ప్రతినిధి, చంద్రగిరి: చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో చంద్రగిరి గురువీధుల్లో ఊరేగా రు. ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రములు కట్టి, బంగారు ఆభరణములు, సువాసనలు గోలిపే పుష్పాలతో అలంకరించి భక్తులకు దక్షిణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా ఎల్. విజయభాస్కర్ రెడ్డి –బ్రదర్స్, డా" పి .ముని రెడ్డి,పాకాల కృపా లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డిలువ్యవహరిం చారు.అనంతరం ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తిని వాహన మండపానికి తీసుకువచ్చి గాయత్రీ దేవి అలంకరణ చేసి అశ్వ వాహనంపై అదృష్టంపజేసి మంగళ వాయిద్యాలు ,బ్యాండ్ మేళాలు,కోలాటాలు,పిల్లనగ్రోవులు,ఓం శక్తి'భజనల నడుమఅంగరంగ వైభవముగా చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించారు .భక్తులుకర్పూర హారతులు ఇచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ కార్యనిర్వహణాధికారి కె .మమత,పాలక మండలి సభ్యులు ఎం.గోపీనాథ్,ఎం. యోగానందం,ఎం. గోపాల్ రెడ్డి,ఆర్. వెంకట ముని,యు. భారతి,డి .ముని రత్నమ్మ, కే .దుర్గా,పి. పాపమ్మ,జి .దేవి,బి.వి. స్వప్న,పి. పద్మావతి,తో పాటు,ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



# టాటా ట్రస్ట్ పోషకాహారంపై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి – తొట్టంబేడు : మండలం లోని శివనాదపాలెంలో టాటా ట్రస్ట్ పరిధిలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోషణ మాసం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ప్రోగ్రామ్ అసోసియేట్ లక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం, బాలమృతం ఉపయోగాలు, ఫుడ్ ఫోర్టిఫికేషన్ అవసరంపై అవగాహన కల్పించారు. తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలకమని, అందరికీ సమతుల్య ఆహారం అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు మరియు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే బాలమృతం వంటి సప్లిమెంటరీ ఆహారాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రమీల, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, ఏంఎల్ హెచ్ పి తదితరులు పాల్గొన్నారు.




# స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల– లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం. స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, సీఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వరదలపై శాఖలందరూ సమన్వయంతో చర్యలు చేపట్టాలి

### – అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లు

### – జేసీ మేఘ స్వరూప్



ప్రజా భూమి ప్రతినిధి ధవలేశ్వరం

ధవళేశ్వరం ప్రాంతంలో వరదల దృష్ట్యా ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడం అత్యంత ప్రాధాన్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. రెవెన్యూ శాఖ బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించి సహాయ శిబిరాలు ఏర్పాటు చేయాలనీ, పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ పెంపు చేయాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఆనకట్టలు పర్యవేక్షించి నీటి మట్టం వివరాలు అందించాలన్నారు. పోలీసు రెవెన్యూ, ఆర్ ఎమ్ సి అధికారులతో ఘాట్ల వద్ద బ్యారికెంటింగ్ ఏర్పాటు చేసి 24x7పర్యవేక్షణ వ్యవస్థ సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా నిలిపి వేయాలి, రవాణా శాఖ రహదారులు, వంతెనలను పర్యవేక్షించాలి. పౌర సరఫరాలు, సంక్షేమ, వ్యవసాయ, పరిశ్రమలు తదితర శాఖలు తమ పరిధిలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తేనే బాధితులకు సమయానికి సాయం చేరుతుందని జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు: కలెక్టరేట్ కంట్రోల్ రూమ్, బొమ్మూరు – 89779 35611, ఆర్డీవో కార్యాలయం, రాజమహేంద్రవరం – 0883-2442344, ఆర్డీవో కార్యాలయం, కోవ్వూరు – 79953 67797. కామన్ టోల్ ఫ్రీ నంబర్లు: 1070, 112, 1800-425-0101, 8333905022. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దిబ్బలపాలెం శ్రీ సంతోషి మాత ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏలేశ్వరం నగర పంచాయతీ లో ఉన్న దిబ్బలపాలెం శ్రీ సంతోషిమాత ఆలయం వద్ద ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 8వ రోజు సందర్భంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రంలో సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి విశేష ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో శ్రీ సంతోషిమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులకు నోట్ పుస్తకాలు సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఏలేశ్వరం పట్టణ టిడిపి అధ్యక్షుడు మూది నారాయణస్వామి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తితో సంతోషంతో చదవాలన్నారు. ఆ విధంగా చేస్తేనే ఉన్నత శిఖరాలకి అధిరోహించ వచ్చునని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ సభ్యులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు,కౌన్సిలర్ పెంద్ర శ్రీను కూడా హాజరై ఆలయ కమిటీ వితరణ తో కొనుగోలు చేసిన నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు జగన్మాత ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కిలారి రామచంద్రరావు,శంఖాని బాబ్జి, కరోతు గాంధీ,మీసాల సత్యం, కోరాడ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రానికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఫ్యాన్లు అందజేసిన జ్యోతుల నవీన్

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం జెడ్ రాగంపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఫ్యాన్లు జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆసుపత్రిలో ఉండే పేషెంట్లకు అందించే భోజనాన్ని పరిశీలించి పేషంట్ల సహాయకులను ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్న నవీన్. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మన ప్రాంతంలో సామాజిక అవసరాలను గుర్తించి వాటిని అందించేకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్యాన్లు అందించడం జరిగిందని అదేవిధంగా తొందరలోనే ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల సహాయకుల కు ఉచిత భోజనం అందించే ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్ వి ఎస్ అప్పల రాజు, జీను మణిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాంద్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి,వైద్యులు ప్రణీత్, పీలా మహేష్, బోదిరెడ్ల సుబ్బారావు, రాయిసాయి, పాల్గొన్నారు.

## ఈ వి ఎం గౌడన్ ను పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజా భూమి ముమ్మిడివరం



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరిచిన గోదాముల వద్ద పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ పోలీస్ అగ్ని మాపక అధి కారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎయి మ్స్ కళాశాల మూడో అంతస్తు నందు భద్రపరి చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వి వి ప్యాడ్లు భద్రపరిచిన గోడౌన్ ను ఆయన నిశితంగా తనిఖీ చేశారు. తొలుతగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరును, అగ్ని మాపక దళ పరికరాలు, మొదలై నవి పరిశీలించారు. అనం తరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందు లో సంతకం చేశారు. ఈ వి ఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహి స్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ తనిఖీని కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా చేపడుతూ నివేదికలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎప్పటికప్పుడు నివేదించడం జరుగుతుంద న్నారు. ఉప తాసిల్దార్ శివరాజ్ రెవెన్యూ అగ్నిమాపక పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు

## కుయ్యేరులో కన్నులు పండుగ మహచండీ హెూమాలు

### శ్రీమహ చండీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం- భారీగా తరలివచ్చిన భక్తులు





ప్రజాభూమి,కాజులూరు

శరన్నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహచండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో గ్రామానికి చెందిన 20 మంది జంటలు (దంపతులు) ఇక్కడ మహా చండీ హెూమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో హెూమాలు నిర్వహించారు. ద్రాక్షారామ యానం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న శ్రీ మహాలక్ష్మమ్మ తల్లి ఆలయంలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించి శరన్నవరాత్రులకు శ్రీకారం చుట్టారు . ఈసందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు గత ఏడు రోజుల నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కన్నులు పండుగ జరుగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆడపడుచులు భారీగా తరలివచ్చి అమ్మవారికి కుంకుమ పూజ, అభిషేకాలు, చేసి స్థానికంగా రెండు చోట్ల ఏర్పాటు చేసిన మహా చండీయాగంలో పాల్గొన్నారు. మహచండీయాగంలో పాల్గొనే భక్తులకు సౌకర్యార్థం కోసం నామమాత్రపు పీజుతో చండీయాగంలో ఉపయోగించే సామాగ్రిని ఆలయ కమిటీ సమకూర్చింది.కాగా మొదటిరోజు కలశస్థాపనతో గ్రామానికి చెందిన కొర్ల రాంబాబు దంపతులు, నంది కోళ్ల నాగేశ్వరరావు దంపతులు ప్రారంభించగా 11 రోజులపాటు జరిగే ఈశరన్న వరాత్రి ఉత్సవాల్లో ఉదయం సాయంత్రం వీరు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. పులిహెూర, గారెలు,సీరాన్నం, ఉప్మా, సేమియా వంటి పలురకాల వంటకాలు అమ్మవారికి ప్రసాదంగా నైవేద్యం పెట్టి ఇక్కడకు తరలివచ్చిన భక్తులకు వితరణ చేశారు. కాగా గ్రామంలో గత పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు విజయదశమి రోజున భారీగా సంబరాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సన్నాహాలు చేస్తుందని కమిటీ సభ్యులు కొర్ల రాంబాబు ఈ సందర్భంగా ఆంధ్రప్రభ కు తెలియజేశారు.

## పిజి ఆర్ ఎస్ కు పెద్ద ఎత్తున పరిష్కారం కోసం అర్జీలు

### కలెక్టర్ కీర్తి చేకూరి , జేసి వై మేఘ స్వరూప్ తదితరులు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అర్జీల పరిష్కారం కోసం వొచ్చే అర్జీదారులతో నేరుగా మాట్లాడి మాత్రమే , వాటిని ముగింపు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులు ఆదేశించారు.సోమవారం బొమ్మూరు కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక%-%గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, డి.ఆర్.ఓ టి. సీతారామ మూర్తి, ఇతర అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, కొంత మంది అధికారులు అర్జీదారులను సంప్రదించకుండానే అర్జీలను పరిష్కారం చేయడం గమనించామని, ఆమేరకు నివేదికలు ఇవ్వడం జరిగిందనీ, ఈ విధానం పూర్తిగా తప్పని ఆమె స్పష్టం చేశారు. అర్జీలు స్వీకరించడం, వాటిని పరిష్కారం చూపడం తో సరికాదని, ప్రజలకు చూపిన పరిష్కారం పట్ల వారు సంతృప్తి చెందడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలికిన వాటి వివరాలు ఆధారంగా ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేసి సంతృప్తి స్థాయి పై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భం అర్జీలు అందాయి.సోమవారం అర్జీలు స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీ ఆర్వో టి సీతారామ మూర్తి, డీఎస్పీ భవ్య కిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఎస్. భాగ్య లక్ష్మీ, వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ సుధాకర్, డీఎల్డివో ఏ స్లీవా రెడ్డి, పి వీణా దేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్త్రీ ఆరోగ్యంతోనే కుటుంబం ఆరోగ్యం.బంధనపూడి సర్పంచ్ తిరుమల వేణి





ప్రజాభూమి, కాజులూరు

శ్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ ఆరోగ్యంగా ఉంటుందని ,తద్వారా సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని బంధనంపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ పేర్కొన్నారు.మెరుగైన సమాజం స్థాపనకు ప్రతీ కుటంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉండాలని ఆమే అన్నారు .ఈమేరకు సోమవారం స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గొల్లపాలెం పిహెచ్ సి పరిదిలో కాజులూరు మండలం బంధనపూడి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ తిరుమల వేణి మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ శిబిరాన్ని గ్రామసర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ . స్థానిక ఎంపిటిసి సభ్యులు సలాది లక్ష్మణరావు ప్రారంబించినారు.చంటి పిల్లలు వైద్య నిపుణులు డాక్టర్ కళ్యాణ్ వైద్య సేవలు అందించారు . ఈ శిభిరంలో 126 మందికి వైద్య సేవలు అందించారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మాంగోజీ, భాస్కరమణి ,పోషకాహర శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ నల్లమిల్లి సుభాషిణి బులివెంకటరెడ్డి మోకన వాడపల్లి జక్కన రాజేష్ ,స్వామి సాయిబాబా , చిర్ర చిన్నారావు పోతురాజు రాంజనబాబు పలివెల రాంబాబు.గొల్ల వేంకటేశ్వరరావు యర్రంశెట్టి నాగబాబుఎర్రంశెట్టి శంకర్రావు నున్న నారాయణరావు ,సూపెర్వై జరసూర్యారావు కృష్ణ కుమారి,స్వర్ణలత హెల్త్ అసిస్టెంట్ లు నరాల రాజారావు,వెంకటేశ్వర రావు పంచాయతీ కార్యదర్శి శ్రీ చీకట్ల రవికుమార్, పిహెచ్ సి పారామెడికల్ సిబ్బంది 104 సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గున్నారు . ఈ వైద్య శిబిరం లలో ఎన్సిడి స్క్రీనింగ్ కేన్సర్ స్క్రీనింగ్ ఎంసి హెచ్ సేవలు ఇమ్యూనిజషన్అనేమియా స్క్రీనింగ్,పోషణ అవగాహనా కార్యక్రమం జరిగింది.టిబి స్క్రీనింగ్రక్తదానం అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహిచారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులపై సమీక్ష


### కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



కొత్తపేట– ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆసుపత్రి అభివృద్ధిపై ఆసుపత్రి కమిటీ సభ్యులు, డాక్టర్లు, సిబ్బందితో సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు



ప్రకారం రూ 5 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థను చక్కబరిచి శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరిచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.10 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కుక్క, పాము, తేలు కాట్లు నుండి రక్షించేందుకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గుండెపోటుకు సంబంధించి రూ 50 వేలు ఖరీదు చేసే ఇంజక్షన్లు అందుబాటులోకి తీసుకొచ్చామని అవి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వానపల్లి గ్రామానికి చెందిన ఒక పేషెంట్ కు సకాలంలో ఇంజక్షన్ అందించి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిని నిర్లక్ష్యం చేయడం కారణంగా డాక్టర్లు లేకపోవడం రోగుల సంఖ్య తగ్గిపోవడంతో ఏరియా ఆసుపత్రిగా ఉన్న కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సి హెచ్ సి ఆసుపత్రిగా మార్చారని దానిని తిరిగి ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన డయాలసిస్ సెంటర్ ను పూర్తిచేసి అందుకు అవసరమైన సామాగ్రికి నిధులు మంజూరు చేయించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రోగులకు మెరుగైన సేవలందించి ప్రజలకు సహకరించి ఆసుపత్రి అభివృద్ధిలో తోడ్పాడవలసిందిగా డాక్టర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కంఠంశెట్టి శ్రీనివాస్, పల్లికొండ సుధీర్, చిట్టూరి లక్ష్మీ తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలపై కూడా ప్రతాపమా?

### ఇదేనా కూటమి ప్రభుత్వంలో మంచి అంటే ?

### 40వార్డులో శిలాఫలకం పగులగొట్టడంపై మాజీ ఎంపీ భరత్ విస్మయం





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక 40వార్డులో తన హయాంలో వాటర్ ట్యాంకు నిర్మాణం చేయించినచోట వేసిన శిలాఫలకాన్ని పగుల గొట్టడం దిగజారుడు తనానికి నిదర్శనమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. ఆఖరికి ఈవిధంగా శిలాఫలకాలపై ప్రతాపం చూపిస్తున్నారా అని ఆయన విస్మయం వ్యక్తంచేసారు. ఈమేరకు భరత్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కూటమి ప్రభుర్వం వచ్చాక నగరంలో చేసిన పనులు ఏమీ లేనప్పటికీ వైసిపి హయాంలో వేసిన శిలాఫలకాలు ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో మోరంపూడి ప్లైఓవర్ దగ్గర శిలాఫలకాన్ని ఈవిధంగానే ధ్వంసం చేసి ఆతర్వాత ప్రజల్లోంచి వ్యతిరేకత రావడంతో పునరుద్ధరించారని భరత్ గుర్తుచేశారు. అయినప్పటికీ శిలాఫలకాలు కూలగొట్టడం ఆపలేదని ఆయన పేర్కొన్నారు. తిలక్ రోడ్డు సిసి డ్రైన్ శంకుస్థాపన శిలాఫలకం కూడా ధ్వంసం చేసారని ఆయన పేర్కొన్నారు. తాజాగా 40వార్డు వాటర్ ట్యాంకు నిర్మాణం చేసిన దగ్గర ఉన్న శిలాఫలకాన్ని పడగొట్టేశారని భరత్ విమర్శించారు. ఇది చాలా దిగజారుడుతనమని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం మంచి అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. శిలాఫలకాలు కూలగొట్టగలరేమో గానీ, చేసిన అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలను ప్రజల మనోఫలకాల నుంచి తొలగించలేరని భరత్ వ్యాఖ్యానించారు. శిలాఫలకం తొలగించడానికి చెబుతూన్న కారణాలు సహేతుకంగా లేవని ఆయన పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని ఆయన కోరారు.

## అక్టోబర్ ఒకటవ తేదీన మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

### డి ఈ వో (ఉపాధి) హరిచంద్ర ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో అక్టోబర్ 1వ తేదీ (బుధవారం) ఉదయం 10 గంటలకు “జాబ్ మేళా” నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో నైస్ డిజిటల్స్ మరియు నైస్ ఇంట్రాక్టివ్ సంస్థలలోని పలు ఖాళీలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు. డిగ్రీ పూర్తిచేసి కంప్యూటర్ డిజైన్ మరియు డెవలప్మెంట్ రంగంలో ఆసక్తి గలవారు, అనుభవం కలిగిన అభ్యర్థులు, 19 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఈ ఉద్యోగాలకు అర్హులు అని ఆయన వివరించారు. ఇంటర్వ్యూల ద్వారా ఎంపికైన వారికి తక్షణమే అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు.ఆసక్తి గల అర్హత కలిగిన అభ్యర్థులు ముందుగా https://tinyurl.com/jf1may25 ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, రెజ్యూమే, ఆధార్ మరియు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధమై హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్ను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

## సొసైటీ అభివృద్ధికి రైతులంతా సహకరించాలి

### ఖరీఫ్ సీజన్లో 138 టన్నులు రైతులకు అందించాం

### సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు

ప్రజాభూమి,కాజులూరు

త్వరలో తమ సొసైటీ ద్వారా రైతుల సౌలభ్యం కోసం పురుగు మందులు సరఫరా చేయనున్నట్లు పెనుమళ్ళ సొసైటీ చైర్పర్సన్ కొల్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారంపెనుమళ్ళ సొసైటీలో మహా జనసభ నిర్వహించారు. సొసైటి అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంఘ సేవలను, సంఘ ప్రగతిని వివరించారు. అలాగే త్వరలో పురుగు మందుల వ్యాపారం కుడా ప్రారంభిస్తామని వెంకటేశ్వరరావు తెలియజేశారు.ఈఖరీఫ్ సీజన్లో 138 టన్నుల ఎరువులు రైతులకు అందిచామని, సంఘంలో 1080 మంది సభ్యులు ఉన్నారని ఆయన తెలిపారు. సొసైటీ అభి వృద్ధికి రైతులందరూ సహకరించి, సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తద్వారా సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు కోరారు.ఈ సమావేశం లో డైరెక్టర్లు కోన సుబ్రహ్మణ్యం , బొక్కా అప్పన్న , సీఈఓ గొల్లపల్లి శ్రీరాములు , సంఘ సభ్యులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.